# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 11, జూన్ 2023 16 పేజీలు






## రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు అంబురాన్ని అంటుతున్నాయి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



2లో...

- మన ఊరు మన బడితో సౌకర్యాల కల్పన
- పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధం
- కొనసాగుతున్న బడిబాట
- మధ్యాహ్న భోజనంలో బిర్యానీ, కిచిడీ, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ

2లో..

## రేపు మోగనున్న..

# బడి గంట





**ప్రభాతవార్త, సూర్యాపేట :** వేసవి సెలవుల అనంతరం ఈ నెల 12న బడి గంట మోగనుంది. నెల పదిహేను రోజులుగా ఆట పాటలతో ఆనందంగా కాలం గడిపిన విద్యార్థులు రేపటి నుండి బడిబాట పట్టనున్నారు. ఈ మేరకు విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు అన్ని సిద్దం చేసుకుంటున్నారు. కొద్దిరోజులుగా మూలన పడేసిన స్కూల్ బ్యాగులు, పుస్తకాలను బయటకు తీసి పాఠశాలలకు వెళ్లనున్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించాల్సిన పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరాయి. అక్కడి నుండి మండల రిసోర్స్ కేంద్రాలకు తరలించే పనిలో మండల విద్యాశాఖ అధికారులు ఉన్నారు.





2లో...

## గ్రూప్- I పరీక్ష నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- 32 కేంద్రాలు ఏర్పాటు
- హాజరుకానున్న 9,170 మంది అభ్యర్థులు
- ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడదు
- కలెక్టర్ ఎస్.వెంకటరావు

ప్రభాతవార్త సూర్యాపేట

ఈనెల 11న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు ఏరా ్పట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకటరావు తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పరీక్ష నిర్వహణపై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1గం. వరకు పరీక్ష నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సూర్యపేటలో 32కేంద్రాలలో 9,170 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. కేంద్రాలలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండేలా చూడాలని సూచించారు. పరీక్షకు ముందుగా మాక్‌డ్రిల్ నిర్వహించాల న్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడదన్నారు.



2లో...

# బైక్ దొంగల ముఠా అరెస్ట్

**చౌటుప్పల్, జూన్ 10 ప్రభాతవార్త**

సులువుగా డబ్బులు సంపాదించాలన్న చెడు వెసనాలకు బానిసలైన ముఠా సభ్యులు కష్టపడకుండా సంపాదించాలన్న లక్ష్యంతో పార్కింగ్ చేసిన మోటార్ సైకిల్‌ను చోరీ చేసిన ముఠా సభ్యులను శనివారం చౌటుప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. చౌటుప్పల్ ఏసిపి మొగిలయ్య తన కార్యాయల ఆవరణలో కేసు వివరాలను మీడియాకు వివరించారు. మండలంలోని అంకిరెడ్డిగూడెంకు చెందిన మహాంకాళి మల్లేశం(22), రాపోలు కిరణ్(21), రాపోలు నర్సింహా(27), సంపంగి శివ(19) అనే వ్యక్తులు



2లో...

# దైవ చింతన కలిగి ఉండాలి

ప్రభాతవార్త సూర్యాపేట

గ్రామ దేవతలకు ప్రతినిధి బొడ్రాయి అని, ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని అప్పుడే మానసిక ప్రశాంతత ఉంటుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకంట్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యపేట మండల పరిధిలోని బాలెంల గ్రామంలో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.



# అధికారులతో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:**

నేడు నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో సజావుగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణా రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంల సమావేశమందిరంలో టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై ఎస్.పి అపూర్వరావు అధనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజన్ అధికారులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ఉదయం 10.30 నుండి 2లో...

# రేపు మోగనున్న బడిగంట

**(మొదటి పేజీ తరువాయి..)**

పాఠశాలల పున: ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న విద్యా దినోత్సవం నిర్వహించనున్నారు. ఆ రోజున పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, 6 నుండి 10వ తరగతి వరకు ఉచితంగా నోట్ పుస్తకాలు కూడా పంపిణీ చేయనున్నారు. ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వం ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేయనుంది. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వారి చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్య, నోట్ పస్తకాలు అంజేయనున్నారు. అంతే కాకుండా ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ కూడా ఇవ్వనున్నారు. వేసవి సెలవుల్లో క్లాత్ తెప్పించి దుస్తులను కుట్టించారు. ప్రతి స ంవత్సరం ఆలస్యం అవుతున్నందున ఈ ఏడాది యూనిఫామ్ కూడా పాఠశాలలు పున: ప్రారంభ ం కాగానే అందజేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో 968 పాఠ:శాలలు ఉన్నాయి. 63,805 మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది. 5,79,090 పాఠ్య ఫుస్తకాలు అవసరం ఉండగా ఇప్పటికే జిల్లాకు 3.60 వేలు మాత్రమే చేరాయి. మరో రెండు, మూడు దఫాలుగా మిగిలిన పాఠ్య పుస్తకాలు రానున్నట్లు అధికారులు అంటున్నారు. గత విద్యా సంవత్సరం 1-8 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ విద్యా సంవత్సరం 9వ తరగతి కూడా ఆంగ్ల మాధ్యమం అమలు చేయనున్నారు. ఈ మేరకు ఆంగ్ల భాషలో పుస్తకాలను ముద్రించి పుస్తకాలను పంపిణీకి సిద్ధ ంగా ఉంచారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో మన ఊరు – మన బడి కార్యక్రమం అయమలు జరుగుతుంది. గత సంవత ్సం పలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రారంభించారు. ఈ ఏడాది మరి కొన్ని పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద సౌకర్యాలు కల్పి ంచి పాఠశాలలను బలోపేతం చేయనున్నారు. జిల్లాలో బడి బాట కొనసాగుతుంది. ఈ నెల 3 నుండి 9 వరకు బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించారు. ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, ప్రజాప్రతినిధులు పిల్లలను చేర్పించే విషయంలో చొరవ చూపారు. బడిబాట ఈ నెల 17 వరకు కొనసాగనుంది. మన ఊరు – మన బడి, బడి బాటతో 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికారులు, ఉపాధ్యాయులు లక్ష్యం వైపు అడుగులు వేస్తున్నారు. జిల్లాలో పీఎంశ్రీ కింద 22 పాఠశాలలను ఎంపిక చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టింది. పీఎం శ్రీ కింద సంవత్సరానికి ఎంపికైన పాఠశాలలకు రూ. 50 లక్షల వరకు నిధులు మంజూరు చేయనున్నారు. దీంతో ఆయా పాఠశాలల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కలిగి డిజిటలైజేషన్ కానున్నాయి. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తయారవుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారు. 2023-247 సంవత్సరంలో మెను కూడా పెంచారు. ఈ మేరకు ప్రభుత ్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రుడ్లు, అన్నం, సాంబారు. ఆకుకూరలు, కూరగాయలు వాటితో పాటు అదనంగా కిచిడీ, బిర్యానీ, మిక్సిడ్ వెజిటబుల్ కర్రీ కూడా మధ్యాహ్నం భోజనంలో విద్యార్థుల అందజేయనున్నారు. పెరిగిన ధరలకనుగుణంగా బిల్లులు కూడా పెంచాలని లేని పక్షంలో కొత్త మెను అమలు చేయాలంటే నష్టపోవాల్సి వస్తుందని మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీ సభ్యులు అంటున్నారు. నిర్వహణ భారమవుతుందంటున్నారు. బిల్లులు కూడా నెలవారీగా రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఈ విద్యాశాఖ క్యాలెండర్‌ను కూడా విడుదల చేసింది. పాఠశాలల పనిదినాలు, ఎఫ్ఎ-1. 2, 3. 4, ఎస్ఎ-1. 2, దసరా, క్రిస్మస్, సంక్రాంతి సెలవులు, పదవ తరగతి ప్రీ ఫైనల్, వార్షిక పరీక్షలకు సంబంధించి కూడా విద్యాశాఖ ప్రకటించింది. నిర్ణయించిన క్యాలెండర్‌ను అమలు చేసేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం నిర్ణయించిన ఫీజులు మోతమోగిస్తున్నాయని సామాన్యులు చెల్లించే పరిస్థితి లేనందున అధిక ఫీజుల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అంటున్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేస్తున్నారు. అధికారులకు వినతిపత్రాలు కూడా అందజేశారు. ఏది ఏమైనప్పటికీ ఈ విద్యా సంవత్సరం సాఫీగా జరగాలని తల్లిదండ్రులు, విదా ్యర్థులు కోరుకుంటున్నారు.

# రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు అంబురాన్ని అంటుతున్నాయి

**-తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ దర్శనికతకు నిదర్శనం**

**-పిడికిలెత్తిన చేతులే హోరుతులు పడుతున్నాయి**

**-కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత లబ్ధి పొందింది యాదాద్రి జిల్లానే**

**-అభివృద్ధిలో అధికారుల పాత్ర అమోఘం**

**మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి**

**భువనగిరి, ప్రభాతవార్త :**

స్వరాష్ట్రంలో సుపరిపాలనకు కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం చక్కటి తార్కాణమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్రీకరణతో పాలనను ప్రజల చెంతకుచేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని ఆయన కొనియాడారు. కొత్త జిల్లాలుగా రూపాంతరం చెందిన జిల్లాలో ఎక్కువగా ప్రయోజనం కలిగింది భువనగిరి జిల్లాకేనని ఆయన అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం భువనగిరి యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సుపరిపాలన దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, శాసనసభలో పైళ్ళ శేఖర్‌రెడ్డి, గాధరి కిషోర్‌కుమార్, ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డీ.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బికూనాయక్, మున్సిపల్ చైర్మన్‌లు ఆంజనేయులు, వెన్ రాజు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్‌గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ది నాగిరెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వివిధ సంఘాల ప్రతినిధులు, నూతన గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ .. అభివృద్దిలో అధికారుల పాత్ర అమోఘమని ప్రశంసించారు. 2014కు పూర్వం విద్యుత్ శాఖపై పిడుకిలెత్తిన చేతులే దశాబ్ది ఉత్సవాలలో హారతులు పడుతున్నారని, అందుకు విద్యుత్ సబ్ స్టేషన్‌లపై చేతులే దశాబ్ది ఉత్సవాలలో హారతులు పడుతున్నారన్నారు. అందుకు విద్యుత్ సబ్ స్టేషన్‌లపై దాడులు చేసి అధికారులను బంధించిన ప్రజలే విద్యుత్ విజయోత్సవ వేడుకల్లో నుదుట కుంకుమ దిద్ది హారతులు పట్టిన ఉదంతమే ముఖ్యమంత్రి కేసిఆర్ దార్శనికతకు నిదర్శనమన్నారు. ప్రజలు, అధికారులు కలిసి సాధించిన ఫలితాలను ఉత్సవాలుగా నెమరువేసుకోవడం, కలిసి సంబురాలు చేసుకోవడం ఎక్కడా ఉండదని, ఒక్క తెలంగాణలోనే సాధ్యమైందని ఆయన చెప్పారు. 21 రోజులు నిర్వహించుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, రాష్ట్రం రాక ముందు, రాష్ట్రం వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధిని వివరించారు. అలాగే ప్రపంచంలో కూడా నెంబర్‌వన్‌గా అయ్యేందుకు కృషి చేద్దామని అన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్రం సాధించుకున్నాక ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలనేది ముఖ్యమంత్రి ఆలోచన అని, కలలో కూడా ఎవరూ ఊహించలేదని భువనగిరి జిల్లా అవుతుందని, కలెక్టర్, డీసీపీ వస్తారని అనుకోలేదని, ఒకప్పుడు కలెక్టర్, ఎస్పీలను కలువాలంటే కష్టసాధ్యమయ్యేదని, ఈ రోజు వారిని కలువడం ప్రజలకు సులువు అయ్యిందని, ముఖ్యమంత్రి ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకుని ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని, కొత్తగా ఏర్పడిన చిన్న గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ .. గతంలో 334 గ్రామపంచాయతీలుగా ఉంటే కొత్తగా 87 గ్రామపంచాయతీలుగా ఏర్పాటు అయ్యాయని, అందులో 37 తండాలు, గ్రామపంచాయతీలుగా మారాయని, తద్వారా పరిపాలనలో పారదర్శకత పెరిగిందని అన్నారు. మన కలెక్టరేట్ కార్యాలయం చూపించడం గర్వంగా ఉంటుందని, అధికారులు వృత్తి ధర్మంతో పాటు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని, అభివృద్ధిలో భాగస్వామ్యులవుతున్నారని అన్నారు మన రాష్ట్రంలో ఉన్న సంక్షేమ కార్యక్రమాలు, సంస్కరణలు ఏ రాష్ట్రంలో లేవని, తహసిల్దార్‌లు, జాయింట్ రిజిష్టర్‌లుగా వ్యవసాయ భూములను పారదర్శకంగా రిజిస్ట్రేషన్ నిర్వహిస్తున్నారని, మన జిల్లాలో భూ రికార్డుల రూమ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నామని, అవసరమైన వారికి వెంటనే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో చెరువుల పూడికతీత, పచ్చదనం పెంపు కార్యక్రమాలతో 6 మీటర్ల జలాలు పెరిగాయని, 421 గ్రామపంచాయతీలలో 350 చెరువులలో నీరు నిండి ఉన్నాయని, బోనాలు, బతుకమ్మలు, కట్టమైసమ్మ పండుగలతో ఊరూరా చెరువుల పండుగ ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడడంలో తెలంగాణ దేశానికే మోడల్‌గా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవా ద్వారా సుపరిపాలన సేవలు అందించిన మీ సేవా నిర్వాహకులకు ఈ సందర్భంగా మంత్రి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజేష్‌చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డీ.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూనాయక్, మున్సిపల్ చైర్మన్‌లు ఆంజనేయులు, వెన్‌రాజ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్‌గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వివిధ సంఘాల ప్రతినిధులు, నూతన గ్రామపంచాయతీలు సర్పంచ్‌లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్- I పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

కేంద్రాల వద్ద మెడికల్ క్యాంప్‌లను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తోపాటు ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలన్నారు. పరీక్షకు ముందు ఒఎంఆర్‌పై బబ్లింగ్ చేసే విధానం గురించి అభ్యర్థు లకు అవగాహన కల్పించాలన్నారు. టీఎస్‌పీఎస్‌సి నియమనిబంధనల ప్రకారం పరీక్ష నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎలా ంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఆర్డీవో రాజేంద్ర కుమార్, ఏవో శ్రీదేవి, డిఎస్‌పి నాగభూషణం, రవికుమార్, అధికారు లు పాల్గొన్నారు.

# అధికారులతో గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్షా ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

**(మొదటి పేజీ తరువాయి..)**

మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్న గ్రూప్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లును చేయాలని సూచించారు. పరీక్షకు సబంధించిన సమస్యలు తెలుపడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 18004251442 ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నల్లగొండలో 51 కేంద్రాల్లో 16095 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలుఏర్పాటు చేసినట్లు, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, టాయిలేట్స్ ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరాదని ఆదేశించారు. జిల్లా ఎస్పి అపూర్వరావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రం సమీపంలో ఉండే జీరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓలు, డిఎస్‌పిలు, ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజన్ అధికారులు, సబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బైక్‌లను దొంగిలించే ముఠా అరెస్టు

**(మొదటి పేజీ తరువాయి..)**



కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారు. కానీ ఎంత చేసిన సంపాదన రావడం లేదని ముఠాగా ఏర్పడి హైదరాబాద్‌లోని ఉప్పల్, భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన మోటార్ సైకిల్స్‌ను దొంగిలించి డబ్బులు సంపాదించాలని చూశారు. ఆయా ప్రాంతాల్లో చోరీ చేసిన మోటర్ సైకిల్స్‌ను అంకిరెడ్డిగూడెంలోని మల్లేశం నివాసంలో దాచిపెట్టారు. హైదరాబాద్‌లో విక్రయించేందుకు శనివారం ఉదయం వెళ్తున్న సమయంలో వలిగొండ క్రాస్ రోడ్డులో ఎసిపి మొగిలయ్య పర్యవేక్షణలో ఎస్‌ఐలు దేవేందర్, అనిల్‌ల ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పదంగా తారసడిన ఈ ముఠా సభ్యులను పట్టుకునే ప్రయత్నం చేయగా ముగ్గురు చిక్కగా, ఒక్కరు పపారు అయ్యారు. పట్టుబడిన వారిని పూర్తి స్థాయిలో విచారించగా చేసిన నేరాలను ఒప్పుకున్నారు. ఈ మేరకు వారి నుంచి ఐదు మోటార్ సైకిల్స్, రెండు సెల్ ఫోన్లు, స్వాదీనం చేసుకున్నారు. ఆ మేరకు ముఠా సభ్యులను కోర్టుకు రిమాండ్ చేసి పూర్తి విచారణ నిమిత్తం కోర్టు అనుమతితో తిరిగి పోలీసులు కస్టడిలోకి తీసుకున్నారు. కాగా మోటార్ సైకిల్‌ను చోరీ చేసిన ముఠా సభ్యులను పట్టుకున్న పోలీసులను ఎసిపి అభినందించారు.

# దైవ చింతన కలిగి ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ స ందర ్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాలు పండుగ నిదర్శమన్నారు. ఆచారాలకు అనుగుణంగా దైవచింతనను కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి భిక్షం, గ్రామసర ్పంచ్ రమేష్‌నాయుడు, వైస్ ఎంపిపి శ్రీనివాస్‌నాయుడు, ఉపసర్పంచ్ సతీష్‌కుమార్ గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తిరుమలేష్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి

## : నల్లగొండ పార్లమెంట్ ఇన్‌చార్జ్ మహేంద్రనాథ్ పాండే

**హాలియా, ప్రభాతవార్త. జూన్ 10:** కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులను ఏర్పాటు చేయడంతోనే ఆయా ప్రాంతాల అభివృద్ధి చెందుతున్నాయిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి, నల్లగొండ పార్లమెంట్ ఇన్‌చార్జ్ మహేంద్రనాథ్‌పాండే అన్నారు. శనివారం కేంద్ర ప్రభుత్వ నిధులతో 14వ మైలు వద్ద ఎడమ కాల్వపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ప్రభాస్ యోజన, మహాజన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్నామని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ నుంచి నకిరేకల్ వరకు 370 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారి పనులను పూర్తి చేశామని ఇది రెండు సంవత్సరాల సమయం ఇచ్చామని జులై 31వ తేదీ వరకు పూర్తి కావాల్సి ఉందన్నారు. బ్రిడ్జి మాత్రమే మిగిలి ఉన్నదని అది కూడా నిర్ణిత సమయానికి పూర్తి చేస్తామన్నారు. ఈసంద ర్భంగా పనుల గురించి ఇంజనీర్లను అరా తీశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఏంగా ఉపయోగ పడుతుందని, దోచుకున్న డబ్బుతో బీఆర్ఎస్ పార్టీ విస్తరణకు ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. ధరణి కూడా పెద్ద స్కాం అని విలువైన భూములను కమీషన్లకు కక్కుర్తి పడి విక్రయిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మహాజన్ సంపార్క్ అభియాన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ వీరెల్లి చంద్రశేఖర్, నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, కంకణాల నివేదితరెడ్డి, చెన్నువెంకట్ నారాయణరెడ్డి, నంద్యాల ప్రవీణ్, బైరబోయిన శంకర్, కటకం మల్లికార్జున్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ఉయ్యాల నరిసంహా, కేతావత్ రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు చైతన్యవంతం కావాలి: మాజీ సీఎల్‌పీ నేత జానా

**హాలియా, ప్రభాతవార్త. జూన్ 10** గిరిజనులను చైతన్యవంతం చేసేందుకే గిరిజన చైతన్య యాత్ర కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం హాలియాలోని పాత ఐటీఐ భవనంలో గిరిజన చైతన్య యాత్ర పోస్టర్‌ను అవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గిరిజనులు చైతన్య వంతం కావాల్సిన అవశ్యతక ఉందని, వారిని చైతన్యం చేసేందుకే కుందూరు జయవీర్‌రెడ్డి అధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుంచి నాగార్జునసాగర్ నియోజక వర్గంలో యాత్ర చేపడుతున్నట్లు పేర్కొరన్నారగిరిజనులను చైతన్య వంతం చేసేందుకే గిరిజన చైతన్య యాత్ర కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం హాలియాలోని పాత ఐటీఐ భవనంలో గిరిజన చైతన్య యాత్ర పోస్టర్‌ను అవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గిరిజనులు చైతన్యవంతం కావాల్సిన అవశ్యతక ఉందని, వారిని చైతన్యం చేసేందుకే కుందూరు జయవీర్‌రెడ్డి అధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుంచి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో యాత్ర చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, జెడ్‌పీటీసీ నందికొండ రామేశ్వరమ్మ, అనుముల పాండమ్మ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పొదిల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పూల నాగయ్యకు ఘనంగా సన్మానం

**ఆలేరు, జూన్ 10, ప్రభాతవార్త:**



ఉమెన్ రైట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 8,9 తేదీలలో రాజమండ్రిలో జరిగిన వివిధ రాష్ట్రాల హెచ్ఆర్సి నిర్వ హించిన సెమినార్లో బాలల హక్కులు, బాధ్యతలు, తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు బాధ్యత, పోక్స్, ఇంటర్నెట్, మరకద్రవ్యాలు, సెక్స్ ఎడ్యుకేషన్ వివిధ అంశాల అవగాహన కార్యక్రమంలో గత కొద్ది సంవత్సరాల నుండి క్రీడా, సాంస్కృతిక, సాంఘిక, పలు ప్రజా కార్యక్రమాల్లో ఆలేరు మున్సిపల్ పట్టణానికి చెందిన పూల నాగయ్య పీఈటీహెచ్ఆర్సి కు పాల్గొంటున్న సందర్భంగా వివిధ రాష్ట్రాల ప్రతినిధులచే ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ రాష్ట్రాల కోఆర్డినేటర్ అంబేద్కర్, తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రమేష్, ఆనంద్ దేవిద్ సోమ నర్సయ్య, బితేందర్‌రెడ్డి, రామచంద్రయ్య, శేఖర్‌రెడ్డి, వివిధ జిల్లాల హెచ్ఆర్సీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం

**మాడ్గులపల్లి, జూన్ 10 ప్రభాతవార్త**



మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన వేముల అబ్బయ్య(70) గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. శనివారం మృతదేహానికి గ్రామపంచాయితీ సర్పంచ్ మంగ యాదగిరి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని కుమారులు వేముల రమేష్, వేముల వీరయ్యలకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ వార్డు సభ్యులు మంగ శ్రీనివాస్, మంగ నాగరాజులతో పాటు మంగ ఆంజనేయులు, మీసాల నాగేందర్, రాచూరి యాదగిరి, వల్లపుదాసు సతీష్, పాంపాటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన యాతాకుల అంజయ్య

**నకిరేకల్, జూన్ 10, ప్రభాతవార్త :**



నకిరేకల్ పట్టణంలోని పద్మనగర్ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ మాజి ఎంపిటిసి అగు అయిటిపాముల ధర్మయ్య శనివారం అనారోగ్యంతో మరణించినందున వారి పార్థీవ దేహంపై పూలమాల వేసి శ్రద్దాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి న తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య, మాజీ తెలుగుదేశం పార్టీ నాయకులు బచ్చుపల్లి మునింద్రరావు, ఎరుకుల లక్ష్మమక్క తదితరులు పాల్గొన్నారు.

# పైడిమర్రి వెంకటసుబ్బారావు సేవలు అదర్శనీయం

**హాలియా, ప్రభాతవార్త. జూన్ 10:** భారతదేశ ప్రతిజ్ఞ రచయిత బహుబాషా శాస్త్రవేత్త పైడిమర్రి వెంకటసుబ్బారావు సేవలు అదర్శనీయమని ఉపాధ్యాయ నాయకులు మందా సైదులూరవుగౌతమ్ అన్నారు. శనివారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత జాతీయ ప్రతిజ్ఞను పైడిమర్రి వెంకటసుబ్బారావు రచించి దేశ సమైక్యతకు సమగ్రతకు ఎంతగానో కృషి చేశారని దేశభక్తిని పెంపొందించేందుకు అయన అందించిన సేవలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో విశ్రాంత పోలీస్ అదికారి యడవల్లి సోమశేఖర్, పంచాయతీ వార్డు యడవల్లి సైదులు, మహిళా నాయకులు యడవల్లి సునీత, మందా వెంకటమ్మ, యడవల్లి సోమయ్య, సపావత్ సోనీ, దారావత్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపానికి గుర్రై మహిళా ఆత్మహత్య

**కేతేపల్లి, జూన్ 10, ప్రభాతవార్త :**



ఉరేసుకొని మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేతేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కేతేపల్లికి చెందిన పసల బాల భాస్కర్ తన అన్నదమ్ముల మధ్య గత కొన్ని రోజులుగా భూ వివాదం జరుగుతుంది. ఈ భూ వివాదం సమస్య కారణంగా పసల బాల భాస్కర్ తనభార్య సరితకు ఇంట్లో కొద్ది రోజులుగా తగాదా పడుతున్నారు. ఈ భూతగాధ విషయంలో మనస్థాపానికి గుర్రైన సరిత వయసు 28 ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని మృతి చెందింది. చుట్టుపక్కల వాళ్ళు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సరిత తండ్రి బందలూరుదు రాజు ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ ఎస్ వెంకటేశ్వర్లు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# గుండా జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ దిష్టి బొమ్మ దహనం

**నకిరేకల్, జూన్ 10, ప్రభాతవార్త :**



గొర్రెల పంపిణీలో భాగంగా నల్లగొండకి విచ్చేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్ టైగర్ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ దిష్టిబొమ్మ దహనం చేసి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ గునగుంటి రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్దం విజయ్,జ్యోతి బసు, సమ్మెట నాగరాజు, సతీష్, రవి, లోకేష్,చందు, ప్రమోద్, సైదులు, శివ, నాగరాజు, బాబురావు, ఆనంద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మారిడి చంద్రశేఖర్ సెట్టి తండ్రి యొక్క వర్ధంతి సందర్భంగా మున్సిపాలిటీ కార్మికులకు అల్పాహారం

**నకిరేకల్, జూన్ 10, ప్రభాతవార్త :**



లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటెన్నియల్ శనివారం ఉదయం 7 గంటలకు మనక్లబ్ అధ్యక్షులు మారిడి చంద్రశేఖర్ సెట్టి తండ్రి యొక్క వర్ధంతి సందర్భంగా తన యొక్క శ్రీ ప్రసాద్ ఉడిపి హోటల్ వద్ద 40 మంది మున్సిపాలిటీ కార్మికులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మారిడి చంద్రశేఖర్ సెట్టి, ప్రధాన కార్యదర్శి వంటెపాక సోమేష్, ట్రేజరర్ కందాల వెంకటరెడ్డి, యానాల రాంరెడ్డి, ఇతర లయన్ సభ్యులు అందరు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినందులకు ధన్యవాదములు తెలుపుచున్నాము.

# అర్థిక సహాయం అందజేత

**హాలియా, ప్రభాతవార్త. జూన్ 10:** అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన పెరిక బిక్షం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గ్రామానికి చెందిన యువకులు 26వేల రూపాయల అర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఉర్లగొండ వెంకటయ్య, వార్డు మెంబర్ దొండ ప్రబాకర్, ఆర్ఎంపీ డాక్టర్ తిరుపతయ్య, తరి వెంకటేశ్వర్లు, దొండ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శశిధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*నడిగూడెం, జూన్ 10 ప్రభాతవార్త*



కోదాడ నియోజకవర్గ మాజీ నియోజకవర్గ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు శనివారం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నడిగూడెంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సీ ్వట్లు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు బాణాల నాగరాజు, గుండు విజయ రామారావు మాట్లాడుతూ శశిధర్‌రెడ్డి రాజకీయంగా మరిన్ని పదవులు అధి రోహించాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు రామన ్సయ్య, కొండా ఉపేందర్, వీరబాబు, లక్ష్మీనారాయణ, జానీ, ప్రదీప్‌కుమార్, రామిరెడ్డి, కాసాని వెంకన్న, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు అవకాశం కల్పించాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 10 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం బిసి కులాలకు ఆర్థిక చేయూతనందించే పథకం కింద అందించే లక్ష రూపాయల పథకంలో రాష్ట్రంలోని గీత కార్మికులకు వర్తింజేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుగూరి గోవింద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆలయంలో గీత కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాటి బ్రిటీష్ కాలం నుండి ఏకైక కులవృత్తి గౌడ కులస్తులన్నారు. ప్రస్తుతం గీత కార్మికులు దుర్బర జీవితాన్ని గడుపుతున్నారని రోజుకు మూడు సార్లు తాటి చెట్టు ఎక్కి దిగి చావుతో పోరాడుతున్నాడని, ఇంటికి వచ్చే దాక నమ్మకం లేని ఏకైక వ్యక్తి గీత కార్మికుడని ఆయన అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదుకోవాల్సిందిపోయి కులవృత్తిని నిర్లక్ష్యానికి గురి చేయడం తగదన్నారు. త ్వరలో బిసి కులాలకు అందించే లక్ష రూపాయల పథకం గీత కార్మికులకు కూడా వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గునగంటి కృష్ణ, రాపర్తి సత్తయ్య, పొడిశెట్టి వెంకన్న, రాపర్తి నాగయ్య, నర్సి ంగ్ నాగయ్య, రాపర్తి లచ్చయ్య, రాపర్తి లింగయ్య, పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం

*సూర్యాపేట టౌన్, జూన్ 10 ప్రభాతవార్త*



దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సరాల సత్యనారాయణ అన్నారు. దివ్యాగులకు పెన్షన్‌ను రూ. 3016 నుండి 4016కు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్, విత్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ వాసుదేవ్‌రెడ్డి చిత్రపటాలకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శనివారం ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత ్వం పనిచేస్తుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సమితి జిల్లా అధ్యక్షుడు నయీం, వల్లపు లింగయ్య, గొర్రెముచ్చు రవికుమార్, కుర్రి నాగయ్య, శ్రీనివాస్‌చారి, బైరు వెంకన్న, మల్సూర్, రాజశేఖర్, హర్షియా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యావాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

*నడిగూడెం, జూన్ 10 ప్రభాతవార్త*

విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున గతంలో పనిచేసిన విద్యా వాలంటీర్లను ప్రభుత్వం వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ మండల వెంకన్న కోరారు. ప్రభుత ్వ పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యావాలంటీర్లను 2020లో విధుల ను ండి తొలగించారన్నారు. దీంతో వారు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నెలకు రూ. 12 వేలు వేతనం చెల్లించే వారని, చాలీచాలని వేతనంతో ఇబ్బందులకు గురయ్యే వారన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు సమానంగా విధులను నిర్వర్తించారన్నారు. వేతనాలను పెంచి జూన్ 12 నుండి విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న ందున వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. నెలకు రూ. 25 వేతనం ఇవ్వాలన్నారు.

## రుణాలు మంజూరు చేయాలి

*నడిగూడెం, జూన్ 10 ప్రభాతవార్త*

విరకలాంగుల కార్పోరేషన్ నుండి రుణాలు మంజూరు చేస్తామని అధి కారులు ఉత్తర్వులు జారీ చేయడంతో అర్హులైన వికలాంగులు ధరఖాస్తులు చేసుకున్నారని మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ ్యక్షుడు నూక పంగు గురవయ్య, నాయకులు కృష్ణమూర్తి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, స్నేహ లత తెలిపారు. నెలలు గడుస్తున్నా నేటికీ రుణాలు మంజూరు చేయ లేదని అధికారులు స్పందించి రుణాలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం బిసి సామాజిక వర్గాలలోని 14 కులాలను కులవృత్తులను ప్రోత్సహించేందుకు గాను లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయనున్నట్లు ప్రకటించిందన్నారు. ఆయా కులాలకు చెందిన వికలాంగులు ధరఖాస్తులు చేసుకోగా ఆన్‌లైన్‌లో తీసుకోవడం లేదని పేర్కొన్నారు. దీంతో వికలాంగులు నష్టపోతున్నందున ఆన్‌లైన్‌లో తీసుకునేలా అధికారులు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## దివ్యాంగులకు అండగా సీఎం కెసిఆర్

*కోదాడ రూరల్, జూన్ 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు కానుకగా పెన్షన్‌ను రూ. 1000 పెంచి రూ. 4016 చేసిన సందర్బంగా దివ్యాంగులతో కలిసి సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచి దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా దేశం గరి ్వంచే, అనుసరించే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి సబ్బండ వర్గాలకు అండగా నిలుస్తు న్న తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కెసిఆర్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ సలీం, కుక్కడపు ఖాజా, సోమపంగు అంబేద్కర్, పోయిలపంగు భిక్షం, ఊదరబాబు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణం కోసం తన వంతు సహాయం

*గుర్రంపోడ్, జూన్ 10, ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డిని నల్లగొండ జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి మా సొంత గ్రామం పాల్వాయిలో నిర్మాణం జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి మీ వంతు సాయం చేయాలని కోరగా వారు వెంటనే స్పందించి రూ. 1,00,116లు ఇచ్చినారు. విరాళం ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వెలుగు రవి, ఆకుల రాజేష్, దేశ్పాక హేమంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

*కేతేపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం కానసగోడు గ్రామం చెందిన యాదవ్ సంఘ అధ్యక్షడు నగిరె మహేష్ యాదవ్ వారి వివాహ మహోత్సవంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దైద రవీందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతి శ్రీను, మాద సైదులు, కిరణ్, బొజ్జనాగయ్య, సైదులు, నంద్యాల రమణయ్య, వార్డు నెంబర్ బొల్లి కొండ జానయ్య, వార్డు నెంబర్ జడ బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అశీర్వదించిన మాజీ సీఎల్పీ నేత జానా

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 10:*

హాలియా మున్సిపాలిటీలోని ఎస్అర్ గార్డెన్స్‌లో నిర్వహించిన చీదళ్ల లింగయ్యసుజాత మనవరాల్లు చీదళ్ల శ్రీకాంత్‌వాసవి కుమార్తెలు సంహిత, రుత్విక్‌సాయి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారులను అశీర్వదించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, కాంగెస్ పార్టీ జిల్లా నాయకులు పొదిల కృష్ణ, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 10:*

సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం అనుముల మండల ఎంపీపీ కార్యాలయంలో హాలియాలోకు చెందిన సీహెచ్ గోవర్థన్‌రెడ్డికి 29వేలు, నిడమనూరు మండలం నర్సింహాలగూడెం గ్రామానికి చెందిన లక్ష్మినారాయణకు 45వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఅర్ లక్ష్యమని ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు సీఎం కేసీఅర్ అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, జిల్లా ముస్లీం మైనార్టీ నాయకులు అంజాద్‌ఖాన్, షేక్ జానీ, కొట్టాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతపురి తండాలో ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు

*చింతపల్లి,10జూన్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చింతపల్లి మండల పరిధి ప్రశాంతపురి తండాలో సుపరిపాలన దినోత్సవ వేడుకలు స్థానిక సర్పంచ్ బంగారి జగన్‌నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుర్మేడ్ ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్ హాజరయ్యారు.గ్రామ పంచాయితీని సిబ్బంది రంగవల్లు వేసి మామిడి తోరణాలు, కొబ్బరి మట్టలతో అలంకరించారు. గిరిజన తండానుండి కొత్త గ్రామ పంచాయితీగా ఏర్పడిన ఫ్లెక్సీ ప్రదర్శించి, గ్రామ పంచాయితీ ఏర్ప డటం వల్ల కలిగిన లాభాలను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్య క్రమంలో కార్యదర్శి స్వాతి కుమారి, ఆశ కమలమ్మ, వార్డు సభ్యులు, గ్రామ పంచాయితీ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి దేవస్థానం వారి ఆధ్వర్యంలో సామూహిక ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం

### -సుమారు 100 మంది పిల్లలకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనృ నరసింహస్వామి వారి దేవస్థానం వారు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం కొండకిందగల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయ పురోహితులు సరస్వతి దేవికి పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 100 మంది పిల్లలకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అక్షరాభ్యాస కార్యక్రమంలో స్థానికులు, వివిధ ప్రాంతాల వారు కుటుంబ సమేతంగా వచ్చి వారి చిన్నా పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్న పిల్లలకు వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండేలా ఆలయ పురోహితులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గీతారెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు, స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ నేత జూకంటి ప్రవీణ్‌కుమార్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



బడుగు బలహీన వర్గాల సమస్య లపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీడిత వర్గాల పట్ల అనుసరిస్తున్న దమన కాండకు వ్యతిరేకంగా రెండు దశా బ్దాలుగా ఆలుపెరగని పోరాటాలు నిర్మాణం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య దర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని పురస్క రించుకుని శనివారం రాజాపేట మండలం కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలలోని రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. గొంతులో ప్రాణం ఉన్నంత వరకు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పాటుపడతానన్నారు. చట్టసభల్లో రాజకీయ ప్రాతినిత్యం దక్కని కులాల కోసం, తెలంగాణలో సామాజిక న్యాయ సాధన కోసం శక్తి వంచన లేకుండా పోరాడుతానన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించే పార్టీలకే మా మద్దతు ఉంటుందన్నారు. దళిత బంధు తరహాలో బీసీ బంధు ప్రవేశపెట్టి బీసీల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ళ లింగం, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు రావుల శ్రీనివాస్, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు రావుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన సాయం

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన కొమ్ము నాగేందర్ కుటుంబానికి శనివారం జెల్ల పరమేష్ యువసేన తరఫున రూ.5వేలు విలువ చేసే నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు జెల్ల కరుణాకర్, ప్రసాద్, నగేషన, సందీప్, కళ్యాణ్ మనోహర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. జెల్ల పరమేష్ యువసేనను అన్ని పార్టీల నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గట్టు నిఖిల్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ భారాస గ్రామ శాఖ అధ్యక్షులు తుపాకీ బాలరాజు తమ్ముడు అయిన మధు ముదిరాజ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను బీఆర్ఎస్ జిల్లా నాయకులు గట్టు తేజస్వి నిఖిల్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఉపసర్పంచ్ సీతారాజు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మండలం ఏర్పాటు అయ్యేవరకు వెంట ఉండి నడిపించాలని మీడియాకు విజ్ఞప్తి చేసిన జేఏసీ

రాజాపేట ప్రభాతవార్త:



అన్ని అర్హతలు ఉన్న రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ 305 రోజులుగా చేస్తున్న రిలే దీక్షలకు పూర్తిస్థాయి మద్దతు తెలుపుతూ ప్రభుత్వానికి తమ విన్నపాన్ని మీడియా ద్వారా తెలియజేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ తమ విన్నపాన్ని మీడియా ద్వారా తెలియజేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారందరికీ జేఏసీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం దీక్షా శిబిరం వద్ద జేఏసీ సభ్యులు మాట్లాడుతూ.. మండలం ఏర్పాటు అయ్యే వరకు తమకు ఇలాగే ప్రోత్సాహాన్ని అందిస్తూ ముందుకు నడిపించాలని మీడియా సేవలు రఘునాథపురం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శనివారం 305వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు, చల్లూరి చిన్న పోచయ్య, గంధమల్ల వెంకటేశం, మదురి వెంకటేశం, బండరి రాజు, కలకుట్ల కొమురయ్య, పులి నవీన్, బల్ల నరహరి, కటకం నగేష్, కటకం శివ, ఎడ్ల శ్రావణ్, కటకం ప్రశాంత్, కటకం గణేష్, గణపురం నర్సింహులు, లెల్లెపటి పాపిరెడ్డి, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. మండలం ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల జెఏసీ అఖిల పక్ష నాయకులు కూడా పాల్గొన్నారు.

## రేనికుంట-చల్లూరు బీటీ రోడ్డు పనులు ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలో రేనికుంట-చల్లూరు గ్రామాల మధ్య శనివారం బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. సిఆర్ఆర్ నిధులు రూ.1.5 కోట్లతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్, పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు, పెద్దలు, అఖిలపక్ష నాయకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు మంజూరికి కృషి చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో ఉపయోగపడుతుందని, రెండు గ్రామాల దూరం తగ్గనుందని చెప్పారు. రేణిగుంట చల్లూరు గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరుతుందన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

వలిగొండ ప్రభాతవార్త:



మండల కేంద్రంతోపాటు మండలంలోని మల్లెపల్లిలో లోతుకుంటలో శుక్రవారం కురిసిన ఈదురుగాలులలతో కూడిన వర్షానికి ఇంటిపై కప్పు రేకులు లేచిపోయి ఉండడానికి ఇండ్లు లేక నిరాశ్రయులై ఇబ్బంది పడుతున్న కుటుంబాలను డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బాధితులను ఓదార్చి వారికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వారికి తన వంతు సాయంగా వలిగొండలో బాధితులకు కీర్తి వెంకటేశంకు రూ.50వేలు, ఉందాడి యాదమ్మకు రూ.50వేలు, కుమార్‌కు రూ.20వేలు, కనకబోయిన సాయిలుకు రూ.15వేలు, లోతుకుంటలోని బాతరాజు కమల్కకు రూ.30వేలు, మల్లెపెల్లిలో కోళ్లఫారం కూలిపోయిన కొక్కల బిక్షపతికి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, పాశం సతిరెడ్డి, బాధరాజు ఉమా బాల నర్సింహా, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, గరిసె రవి, బోళ్ల శ్రీనివాస్, కంకల కృష్ణయ్య, పల్లెర్ల సుధాకర్, బత్తిని సహదేవ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో వెల్ బేబీ షో కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని ములకలపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో శనివారం వెల్ బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల బరువులను తీసి ఆరోగ్యమైన పిల్లలను గుర్తించారు. బరువులు ఎక్కువగా ఉన్న పిల్లల తల్లిదండ్రులను అభినందించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న వారికి స్పెషల్ కౌన్సిలింగ్, తగు చర్యలు తీసుకోవాలని సలహా, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వి.సులోచన, ఆర్‌బిఎస్‌కే డాక్టర్ మధు, కే.రేణుక, ఆశా వర్కర్లు మంగ, అంబికా, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని గంధమల్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గడిపె యాదగిరి మరణించగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకారం ఒక కింటల్ బియ్యాన్ని శనివారం కుటుంబానికి అందజేసిన మండల పార్టీ ఉపాధ్యక్షులు బొత్తరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు జినకల ఎల్లేష్ యాదవ్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు సాగ బాలరాజ్, సీనియర్ నాయకులు పెద్ద గొల్ల కిష్టయ్య, ఆలేటి శ్రీశైలం, గడిపే శ్రీకాంత్, గడిపే నర్సింహులు, గడిపే ఎల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల కమిటీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో విశ్వబ్రాహ్మణ కమిటీ భవనానికి ఐదు లక్షల నిధులతో శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్‌తో పాటు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం కమ్యూనిటీ భవనానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధి కి దోహదపడుతుందన్నారు. అన్ని కులాల ఆత్మగౌరవం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా కులసంఘాల భవనాల నిర్మాణానికి నిధులు మంజరు చేస్తోందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. బీసీ కులవృత్తులకు సహాయం చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల రుణాన్ని అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఇంత గొప్పగా ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మనం మందరం ఉండగా నిలవాలన్నారు. అనంతరం గంగారం గ్రామపంచాయతీ ఉషన్నపల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ కార్యకర్త పెండ్లి సంపత్‌రెడ్డి ఇటీవల కరెంట్ షాక్‌తో మరణించగా టిఆర్ఎస్ పార్టీ తరపున రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ఆయన భార్య అనసూయకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్, విశ్వ బ్రాహ్మణ గ్రామశాఖ అధ్యక్షులు కోటగిరి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు కోటగిరి కేంద్రం, ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, మియాపురం సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజా కొమురయ్య, సింగిల్ విండో చైర్మన్లు రామచంద్రంరెడ్డి, పురుషోత్తం, నాయకులు దేవయ్య, శ్రీనివాస్‌కుమార్, రమణారెడ్డి, రవీందర్‌రెడ్డి, రామచంద్రంరెడ్డి, మల్లయ్య, సదానందం, గంగారం సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస సతీష్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

# భూస్వాముల ప్రయోజనాల కోసమే ధరణి పోర్టల్ సాధిక్ అలీ హైకోర్టు ఆడ్వకేట్

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ద్వారా భూస్వాములకి లబ్దిచేకూరుతుందని పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ సాధిక్ అలీ అన్నారు. శనివారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో ధరణి సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా ఉన్న సమస్యలను ప్రజలకు తెలిపి వారిని చైతన్యవంతం చేయడానికి 33 జిల్లాల్లో పాదయాత్ర చేశామన్నారు. ధరణిలో కాస్తు కాలం లేకపోవడం ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన పేదల భూములు పట్టాదారు కాలంలో ఉన్న భూస్వాములకే సొంతం అవుతున్నాయి అన్నారు. ధరణి అంటే రైతుబంధు రైతుబీమా వస్తుందని ప్రభుత్వం అబద్దాలను ప్రచారం



చేస్తుండన్నారు. పాసుబుక్ యాక్ట్ 2020 కొత్త ఆర్ఓఆర్ చట్టం ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం తీసుకువచ్చిన సరైన సమయంలో పరిష్కరించక పోవడంతో భూ యజమానులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. శివపల్లి గ్రామంలోని 121 సర్వే నెంబర్లు భూములు కొంతమంది పేదలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోకపోవడం వల్ల పట్టాదారు రాజేశ్వరరావు మీదనే ధరణిలో వస్తున్నందున కొనుగోలు చేసిన రైతుల పరిస్థితి ఏంటాని ప్రశ్నించారు. 5859 జీవో కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గజానికి 1100 కట్టాలని అధికారులు భయ పెడుతున్నారని నిరుపేదలు ఎలా కడతారని విమర్శించారు. ప్రభుత్వ భూముల్ని పేదల నుండి లాక్కోవాడనికి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో సంకనపల్లి లక్ష్మణ్, కంపల్లి బాబు, రాఘవ, పొన్నాల మల్లయ్య, నరసయ్య, పొన్నాల లచ్చయ్య, నాగమ్మతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీయే

## సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి
## ముచ్చర్లలో కాంగ్రెస్ జెండాపండుగ
## కాంగ్రెస్‌లో పలువురు చేరిక

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
ఇచ్చిన మాట నిలబెట్టుకునేది ఒక కాంగ్రెస్ పార్టీయేనని, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో శనినారం గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో నిర్వహించిక జెండా పండుగ రార్యక్రమంలో కెకె ముఖ్యఅతధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాందీకి తెలంగాణ ప్రజలు రుణపడి వుండి రాబోయే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్



పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన మాట నిలబెట్టు కుందన్నారు. ఒకే ఒక సంతకంతో అనాడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు రుణ మాఫీ, ఉచిత విద్యుత్ ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తుచేశారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కెసీఆర్ ప్రభుత్వం ఇంటీకో ఉద్యోగం దేవుడెరిగి కనీసం జిల్లాకు ఒక ఉద్యోగం ఇవ్వలేని దౌర్భాగ్యస్థితిలో ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తానని నేటివరకు అమలు చేయ లేదని, డబుల్‌బెడ్ రూంలు నియోజకవర్గంలో ఎంత మందికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. 13వ ప్యాకేజీ కింద ఉన్న మల్లన్నసాగర్ పూర్తయి, 9వ ప్యాకేజీ కింద ఉన్న ఎగువ మానేరు పనులు పూర్తిచేయించడం చేతకాని దద్దమ్మ మంత్రి కెటీఆర్ అని ఎద్దేవచేశారు. పకులు పూర్తికాక పోవడానికి సమ్మా ధానం చేప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన కెసీఆర్ నేటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల తండాకు చెందిన గురుసింగ్, విస్లావత్ కిషన్, లింలా నాయక్, మంగల్ నాయక్, గోపాల్, అంజ నేయులు, దాసు, బాబు, లక్ష్మన్, తుకారాం, గగులోతు శంకర్, రాజు, నవీన్. సిరియా నాయక్, బాలునాయక్‌లతో పాటు దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు గంగి స్వామి, లచ్చయ్య, అరుణ్‌రెడ్డి, లచ్చయ్య, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జూన్ 10 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ బీర్న దేవాలయంలో అన్నదానం చేసిన సర్పంచ్

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో శ్రీకృష్ణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ బీరప్ప కమరావతి కళ్యాణ మహోత్సవం లో భాగంగా శనివారం చివరి రోజు కావడంతో దిష్టి కుంభం కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేసిన జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ధారబోయిన నరసింహ యాదవ్, ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# 12న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఈ నెల 12న సోమవారం పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద ప్రజాహిత వ్యవస్థాపకులు సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బింగి రాజు తెలిపారు. పార్టీల కతీతంగా ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



జిలాంల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను శనివారం మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ముంజంపల్లి గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో డాక్టర్ సత్యనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ నాయకురాలు డా.అనురాధ, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి సంపత్‌గౌడ్, తిరుమల్‌రెడ్డి, గసిగంటి సంపత్, చలిగంటి సంపత్, గట్టు శ్రీధర్ పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం అద్వర్యంలో చైర్మన్‌కు ఘన సన్మానం

**తిమ్మాపూర్ :**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నుస్తులాపూర్ సహకార సంఘం అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన సందర్బంగా గుజ్జుల రవిందర్‌రెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో రెడ్డి సంఘం అద్యక్షులు దావు సంపత్ రెడ్డి ,సర్పంచ్ మీసా అంజయ్య,ఉప సర్పంచ్ గుజ్జుల ప్రణీత్ రెడ్డి.ప్రధాన కార్యాదర్శి ఎడ్ల భూమిరెడ్డి,కోశాదికారి సంది మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు ,పాలకవర్గం తదితరులు పాల్గోన్నారు.

## సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన శివమారుతిరెడ్డి ఇటీవల సివిల్స్ ఫలితాల్లో 132వ ర్యాంక్ సాధించారు. కాగా ఆయనను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ శివమారుతిరెడ్డి అయిలాపూర్‌తో పాటూ కోరుట్ల నియోజకవర్గానికి వన్నె తెచ్చాడని, శివమారుతిరెడ్డిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, తాటికొండ బాబు, పెరుమాండ్ల వేణు, ముక్కెర రాజేష్, రేవంత్, నరేష్, రాజేష్, శ్రవణ్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీజేఎంఏ నూతన నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త





తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఆకుల రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పోతని ప్రవీణ్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశం పట్టణంలోని మాస్టర్ కళాశాలలో శనివారం జరిగింది. నూతనంగా ఎన్నికైన రాజేష్, పోతని ప్రవీణ్‌కుమార్‌లను సంఘ రాష్ట్ర బాధ్యులు నరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి సన్మానించారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక

### నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త



జాతీయ చేనేత ఐక్యవేదిక నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ కోరుట్ల మండలాధ్యక్షునిగా పట్టణానికి చెందిన గాంజేగి లక్ష్మీపతి నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షుడు మాద రాజాలు ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎన్నికైన లక్ష్మీపతి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాల ద్వారా చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో సమస్యలు పరిష్కరించి చేనేత సంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన అందె సుగుణ, మండలం లోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన అమందు గంగాధర్, తుమ్మ పురుషోత్తం, మండలం లోని తియ్యాయిపల్లె గ్రామానికి చెందిన సుర భీమయ్య-ప్రేమలత, మండలంలోని కల్లూర్ గ్రామానికి చెందిన సంకే సుమతలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేష్‌లతో పాటూ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులున్నారు.

## మనోవరి ఆస్పత్రి ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని మనోవరి ఆస్పత్రి నూతన భవనంలోని మార్పుగా అట్టి ఆస్పత్రిని బీఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనిల్‌లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలందించాలని సూచించారు. అనంతరం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వికలాంగులకు పెన్షన్ పెంపు పట్ల హర్షం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు జీవన తోడ్పాటు, చేయూతనందించేందుకు రూ. 3వేల 16నుండి 4వేల 16కు పెంచడం పట్ల వికలాంగులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని మాదాపూర్ గ్రామంలో వికలాంగులకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, ప్యాక్స్ చైర్మెన్ ఆదిరెడ్డి, పెన్షన్ దారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పురపాలక సంఘంలో పునరాలోచన దినం

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రజలు తమ ఇంటి లోపల వాడి పక్కన పెట్టిన వాటిని తిరిగి ఇతరులకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రతి శనివారం రీ థింక్ డే నిర్వహించాలని ఆదేశించారు. దీంలోని భాగంగా మహిళా సంఘాలకు చెందిన సభ్యులు ఇళ్ల లోపల వాడకుండా ఉన్న పాత దుస్తువులు, ఆటవస్తువులు పాదరక్షలను తీసువచ్చి రీ థింక్ డే సందర్భంగా ఆర్ఆర్ఆర్ సెంటర్‌లో అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్, మెప్మా ఇంచార్జీ, టీఎంసీ సంధ్య, సీఓ శివకుమార్, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు డబ్బులు విడుదల చేయాలి

కథలాపూర్, ప్రభాతవార్త



గత రెండు నెలల నుండి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాల్లో రైతులకు డబ్బులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని, రైతులకు డబ్బులు విడుదల చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సిరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయించి నెలలు గడుస్తున్నా డబ్బుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ బుద్ధి చెప్పటం ఖాయమన్నారు.

## మృతునికి కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని అంబారిపేట్ గ్రామానికి చెందిన రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు చీటి విద్యాసాగర్‌రావు భార్య విజయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆయన కుటుంబాన్ని జగిత్యాల జిల్లా జడ్పీచైర్మెన్ దావ వసంత, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు సర్పంచ్ గోపు శ్రీను, ఎంపీటీసీ గంగరాజం, సింగిల్ విండో చైర్మెన్ గుండారపు గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బని గంగు, మాజీ ఎంపీపీ నాంపెల్లి లింబాద్రి, నాయకులు మహేష్, దేవదాసు, గంగారెడ్డిలున్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, మానవత, సెక్యులర్‌వాది, సామాజిక సేవకులు ముక్కెర చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు టీయూడబ్ల్యూజే హెచ్ 143రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సాజిద్, ఆకుల మల్లికార్జున్, సలీంఫారుఖీ, అన్వర్, మొబీన్, సతీష్, సలావుద్దీన్, లక్ష్మణ్, మునావీర్, కిరణ్, రబ్, నజీబుల్లా, ముక్రం, శంకర్, వినోద్, కిరణ్, సుమన్, సంతోష్‌లు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి జన్మదిన వేడుకల్లో అపశృతి

### -కేకు తింటూ ఒకవ్యక్తి అక్కడే మృతి



మానకొండూర్, ప్రభాతవార్త :

జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ జన్మదిన వేడుకల సందర్భంగా మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ముంజంపల్లి ఓ ఫంక్షన్ హాల్‌లో వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకల్లో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని సంబరాలు నిర్వహించగా అల్గునూర్ గ్రామానికి చెందిన ఆవునూరి మల్లేశం(63)అనే వ్యక్తి వేడుకల్లో పాల్గొన్నాడు. వేడుకల్లో కట్ చేసిన కేక్‌ను మల్లేశం తింటుండగానే ఒక్కసారిగా ఊపిరి ఆగిపోయి మృతి చెందాడు. మల్లేశంకు ఒక్కసారిగా ఊపిరాగిన సమయంలో అదే ఫంక్షన్ హాల్‌లో ఇద్దరు వైద్యులు ఆయనను రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు ఘటన స్థలం చేరుకొని రోధించారు.

# ప్రజా సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## నల్లగొండ ఎంఎల్ఏ కంచర్ల భూపాల్ రెడ్డి

*మాడ్గులపల్లి, జూన్ 10 ప్రభాతవార్త*

స్వరాష్ట్ర సిద్ధిస్తేనే ప్రజలకు చక్కటి పరిపాలన అందిస్తామని 2001లోనే నాటి ఉద్యమనేత, నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మదిలో ఒక ధృడసంకల్పం ఏర్పరుచుకొని చావునోట్లో తలనపెట్టి తెలంగాణ రాష్ట్ర విభజనను సాధించడం జరిగిందని నల్లగొండ ఎంఎల్ఏ కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ఎంఆర్‌సి భవనంలోకి మార్చిన మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు, జడ్‌పి కో–ఆప్షన్ సభ్యుడు ఎండి మోసిన్ అలీ, మండల ప్రత్యేకాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజాలందరి ఆలోచనలకు అనుగుణంగా జిల్లాల పునర్విభజనతో సుపరిపాలన అందిస్తున్నారని ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ అత్యంత పారదర్శకమైన సుపరిపాలన అందించుటకు వివిధ శాఖలను పునర్వ్యవస్తీకరించి, సిబ్బందితో పాటు అధికారాలు, అవసరమైన నిధులు అందజేస్తూ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ విధానం ద్వారా ఏకగవాక్ష పద్ధతిలో గడువులోగా అనుమతిలిస్తూ ఒక్కపైసా ఖర్చు లేకుండా ప్రజలకు చేరువలో ఉంటూ సమర్ధవంతమైన సేవలందించడం జరిగిందన్నారు. ప్రజలకు మరింత చేరువై సుపరిపాలన అందించుటకు, మాడ్గులపల్లి మండలం ఏర్పాటు చేయడంతో మానిటరింగ్ చేయుటకు సులువైందన్నారు. మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేందుకు



కృషిచేస్తానని ఆయన తెలిపారు. తద్వారా వివిధ కార్యాలయాల్లో పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ప్రయాస తప్పుతుందన్నారు. పరిపాలనలో సంస్కరణలు చేపట్టడం ద్వారా ప్రతిశాఖ ప్రజలకు మరింత చేరువై బాధ్యతగా పనిచేస్తున్నాయని అన్నారు. శాంతిభద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు ఇన్నోవా వాహనాలు, నిధుల కేటాయింపు, షీటీమ్‌ల ఏర్పాటు చేసి ఫ్రెండ్లీ పోలీస్ వాతావరణం కల్పించడం జరిగిందన్నారు. పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అనేక సౌకర్యాలు ఏర్పడ్డాయని, ప్రజలు గ్రామాల్లో ఉండటానికి మొగ్గు చూపుతున్నారని, ఇదే తెలంగాణ సాధించిన ప్రగతికి గీటురాయన్నారు. బండికి రెండు చక్రాల్లా అభివృద్ధి, సంక్షేమంలో ప్రభుత్వం దూసుకెళ్లతుందని, నేడు ఏరాష్ట్రం వెళ్లినా మన రాష్ట్రంలో బ్రహ్మాండంగా జరుగుతున్న అభివృద్ధి గురించి అడుగుతున్నారన్నారు. ప్రజల సౌలభ్యంకోసం పాలన వ్యవస్థను వికేంద్రీకరించి అందిస్తున్న సుపరిపాలనపై దేశం యావత్తు ఆశ్చర్యం వ్యక్తం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత చేపట్టిన సంస్కరణలు, సుపరిపాలన, ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మననం చేసుకోవడానికే 21రోజులపాటు దశాబ్ధి ఉత్సవాలను నిర్వహిస్తున్నా మన్నారు. ప్రజలకు చేరువలో మానవీయ కోణంలో పారదర్శకంగా సేవలందిస్తున్న ప్రభుత్వం ఉత్తమమని, ఆ దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువలో సుపరిపాలన అందిస్తూ మన్ననలు పొందుతుందన్నారు. ప్రతి కార్యక్రమంలో పారదర్శకత ఉండేలా ఆన్‌లైన్ వ్యవస్థను పటిష్టపరిచి టిఎస్ ఐపాస్, టిఎస్ బిపాస్, ధరణి, మీసేవ వంటి విధానాల ద్వారా ఒక్క పైసా ఖర్చు లేకుండా గడువులోగా అనుమతిలిస్తున్నదని అన్నారు. రాష్ట్రం,దేశం అభివృద్ధి శాంతిభద్రతలపై ఆధారపడి ఉంటుందని, శాంతిభద్రతలు అదుపులో ఉంటే అభివృద్ధి వికసిస్తుందన్నారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా అదనపు పోలీస్ స్టేషన్ల ఏర్పాటు వల్ల పరిధి తగ్గి ప్రజలకు మరింత చేరువకావడం, వాహనాల కేటాయింపు, నిధులు మంజూరు వల్ల సులువుగా మానిటరింగ్‌చేయుటకు, నేరాలను అరికట్టుటకు వీలయ్యిందని అన్నారు. అంతకుముందు సుపరిపాలన దినోత్సవంలో భాగంగా రూ.20లక్షల వ్యవయంతో నిర్మించనున్న మాడ్గులపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రామ పంచాయితీ సర్పంచ్ తూనం శోభరవి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, ఉపసర్పంచ్ సైదిరెడ్డి, ఇంచార్జి తహశీల్ధార్ శివశంకర్, ఎంపిడిఓ దండ జితేందర్ రెడ్డి, మండల విద్యాధికారి బాలాజీనాయాక్, పంచాయితీరాజ్ ఏఈ రాచూరి నరేష్, మాడ్గులపల్లి, వేములపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డా.సంజయ్, డా.సుచరిత, ఎపిఎం నిజామోద్దీన్, ఎపిఓ నంద్యాల శ్రీనివాసరెడ్డి, ఎఎస్ః జాఫర్, మండల ఇంజనీరింగ్ బాలునాయక్; బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, గాదె వివేక్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదానం

*కోదాడ రూరల్, జూన్ 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని యర్రవరం యర్రవరం గ్రామంలో బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం బాల ఉగ్ర లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర భ్ంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో మంత్రి జగదీష్‌రెడ్డి సహకార ంతో ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ ప్రాంతాభివృద్ధిలో తన భాగస్వామ్యం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భాషబోయిన భాస్కర్, రావుల వెంకటేశ్వర్లు, కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, గరిణె కోటేశ్వరరావు, బండ్ల ప్రశాంతి కోటయ్య, నూకల యుగంధర్‌రెడ్డి, మండల సైదిబాబు, తిపిరిశెట్టి శ్రీనివాసరావు, సుల్తాన్ ముత్తయ్య, వల్లభ సుదర్శన్, జయరాజు, ఆబ్రోయిన సోమయ్య, వేమూరి వరదరావు, కొండలరావు, భాషబోయిన బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్ము దుర్వినియోగం

*కోదాడ టౌన్, జూన్ 10 ప్రభాతవార్త*



ప్రజాధనం అత్యంత నిరుపేదల సంక్షేమానికి ఉపయోగించాలి తప్ప దశాబ్ది ఉత్సవాల పేరుతో జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేయడం సరైంది కాదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం పట్టణంలోని ఎంఎస్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్సవాల పేరుతో చేస్తున్న ఖర్చును అనాధ పిల్లల సంక్షేమానికి వెచ్చించాలన్నారు. దుబారా ఖర్చులు ఆపేసి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే సామాజిక పెన్షన్లు అన్నింటిని రూ. 6 వేలకు పెంచాలన్నారు. ఎన్నికలకు ముందు ప్రజాధనాన్ని ఉత్సవాల పేరుతో దుబారా చేయడం ఓట్ల కోసం వేసే గాలమేనన్నారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రులుగా ఉంటుందని, ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పి తొమ్మిదేళ్లు అవుతుందన్నారు. రెండున్నర లక్షల కోట్ల బడ్జెట్‌లో కెసిఆర్, కెటిఆర్, మంత్రి మండలి అనాధలకు ఇచ్చిన హామీలు అడ్రస్ లేకుండా పోయాయన్నారు. హామీలు అమలు చేయనందుకు నిరసనగా ఈ నెల 23న అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జి ఏపూరి రాజు, యలమర్తి రాము, కత్తి వెంకటేశ్వర్లు, కర్ల విజయరావు, బొడ్డు కుటుంబరావు, పులి నాగేశ్వరరావు, కొలికపంగు ఉపేందర్, పందింటి నవీన్, చేకూరి నవీన్, పాతకొట్ల ప్రకాష్, పులి వెంకటేశ్వర్లు, ఏపూరి పర్వతాలు, కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, మీసాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శేపూరి రవీందర్ జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూన్ 10 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, చిట్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్ శేపూరి రవీందర్ జన్మదిన వేడుకలు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ హాజరై రవీందర్‌కు శాలువా కప్పి గజమాలలు, పూలమాలలతో ఘనంగా సత క్రరించారు. తలపాగా పెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను రవీందర్‌తో కట్ చేయించి ఆయనకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, నకిరేకల్ నియోజకవర్గంలో శేపూరి రవీందర్ లాంటి నాయకుడికి మనందంగా అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు, సినీ నటి కవిత, నాయకులు మైల నర్సింహ, పల్లపు బుద్దుడు, పొట్లపల్లి నర్సింహ, బొడిగె లక్ష్మయ్య, పాపని వనజా వాసుదేవ్, యానాల శ్రీనివాస్‌రెడ్డి, పల్స శ్రీను, కొరివి శంకర్, రాచకొ ండ గోపి, మాస శ్రీనివాస్, పల్లె వెంకన్న, కోరబోయిన లింగస్వామి, చికిలంమెట్ల అశోక్, గుండాల నరేష్‌గౌడ్, పీకే వెంకన్న, ఇమ్మడి విజయ్, నర్రా మాధవి గోపాల్‌రెడ్డి, సలీం నాగాచారి, నరేష్, వెంకటేష్, దినేష్, లింగస్వామి, రాము, నరసింహ, వెంకన్న, సందీప్, అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జెవి సేవలు మరువలేనివి

*మునగాల, జూన్ 10 ప్రభాతవార్త*

దివంగత జెట్టి వెంకటరెడ్డి సేవలు మరువలేనివని, వారి జీవిత ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తవరపు సైదేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెంలో జరిగిన జెవి 22వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కోదాడ నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి జెవి ఎంతో కృషి చేశారన్నారకు. గ్రామ సర్పంచ్‌గా, పార్టీ మండల అధ్యక్షుడిగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వివిధ భాధ్యతలను నిర్వహించారన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి ఆయన చేసిన కృషి నేటికీ మరువలేనిదన్నారు. గ్రామంలో నేటికీ టిడిపి జవసత్వాలు చెరిగిపోకుండా ఉన్నాయంటే జెవి చేసిన కృషి అని ఆయన కొనియాడారు. ముందుగా గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో జెవి విగ్రహానికి ఆయన కుటుంబ సభ్యులత కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెవి కుటుంబ సభ్యులు జెట్టి రాంరెడ్డి, కోటిరెడ్డి, నర్సిరెడ్డి, టిడిపి మండల కార్యదర్శి వి. శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణశంకర్, చల్లా గురవయ్య, నాయకులు మొలుగూరి ప్రదీప్, కుమ్మరి వెంకన్న సానుభూతిపరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజమార్గం

*కోదాడ టౌన్, జూన్ 10 ప్రభాతవార్త*

సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కారం చేసుకునేందుకు కక్షిదారులకు రాజీ మార్గమే రాజమార్గమని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్యలు తెలిపారు. శనివారం కోదాడ కోర్టులో లోక్ అదాలత్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులలో కక్షిదారులు రాజీ చేసుకుని తమ సమయాన్ని ధనాన్ని ఆదా చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్ సందర్భంగా 800 కేసులు పరిష్కారం అయ్యాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ సాధు శరత్‌బాబు, తమ్మినేని హనుమంతరావు, ఆవుల మల్లిఖార్జునరావు, ఎన్. పద్మ, సంధ్య, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజలకు పారదర్శక, సుపరిపాలన అందించడానికి సిఎం కెసిఆర్ కృషి

**దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలు**

**స్వరాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శం**

**తండాలను పంచాయితీలుగా చేసి ప్రత్యేక నిధుల మంజూరుతో అభివృద్ధి**

*కొండమల్లేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త*

పాలన పారదర్శకంగా ఉండటానికి, ప్రజలకు సువరిపాలన అందించడానికి సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిపాలనా సంస్కరణలు తెలంగాణ సత్వర అభివృద్ధికి దోహదపడుతున్నాయని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని తొమ్మిదేండ్లు పూర్తిచేసుకుని 10వ వసంతంలోకి అడుగుపెడుతున్నామని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యంతో సమిష్టికృషితో నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అత్యద్భుతంగా ఫలితాలను సాధిస్తూ ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదని అన్నారు. దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ మారిందని ఆయన తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణ కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాలను, మున్సిపాలిటీలను, మండలాలను, గ్రామపంచాయితీలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో నూతన కలెక్టరేట్లు, ఎస్‌పి ఆఫీసు, మండల పరిషత్ ఆఫీసు, గ్రామ పంచాయితీ భవనాలు నిర్మించుకొని ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు. దేశంలోని ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగిదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అందిస్తున్న ఆసరా సాయం, పేదల జీవితాల్లో వెలుగునిస్తుందని ఆయన అన్నారు. అత్యధికంగా పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఆయన అన్నారు. చేతివృత్తులు చేసుకుని జీవిస్తున్న వెనుకబడిన తరగతుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఆగమైన తెలంగాణ అని, స్వరాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన తెలిపారు. వైద్యరంగంలో ఎంతో పురోగతి సాధిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.



ప్రతీ గడపకు సంక్షేమాన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల పరిపాలన దార్శనికుడు సిఎం కెసిఆర్ అని ఆయన అన్నారు. నూతన జిల్లాల ఏర్పాటు, నూతన మున్సిపల్, పంచాయితీరాజ్ చట్టాలతో ప్రభుత్వ పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడం జరిగిందని ఆయన అన్నారు. 23కొత్త జిల్లాలు కలిపి మొత్తం 33కి పెరిగిన జిల్లాల సంఖ్య, రెవిన్యూ డివిజన్ల సంఖ్య 43 నుంచి 74పెరిగిందని అన్నారు. మండలాల సంఖ్య 459 నుంచి 612వరకు, గ్రామపంచాయితీల సంఖ్య 12769 వరకు పెంచిన తెలంగాణ ప్రభుత్వం అని ఆయన అన్నారు. నూతన సెక్రటేరియేట్, సమీకృత కలెక్టరేట్లు, జిల్లా ఎస్‌పి ఆఫీసుల నిర్మాణంతో పెరిగిన పరిపాలన సౌలభ్యం, ప్రజా ప్రయోజనాలు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ గోపీరాం, ఎంపిపి దూదిపాల రేఖరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, ఎంపిడిఓ బలరాజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లో సుపరిపాలన సంబరాలు

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు సుపరిపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లా, మండలాల ఏర్పడ్డాక పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాల, మండలాల ఏర్పాటుతో సుపరిపాలన అందించే విధంగా చేయడం ద్వారా ప్రజలకు సకాలంలో పనులు, సేవలు అందించడానికి వీలైందని అన్నారు. చిన్న మండలాల ఏర్పాటుతో స్వయంపాలనల వేదిక ప్రజలకు దగ్గర అయిందని, ఒకప్పుడు ఉమ్మడి జిల్లాకు, మండలాలకు వెళ్లాలంటే ప్రయాణ భారం ఎక్కువ అయ్యేదని, ప్రజలకు పరిపాలన అందుబాటులో తీసుకురావడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సేవలు అభినందనీయమని అన్నారు. సంక్షేమ పథకాలు వాటి అమలు తీరు సుపరిపాలన గురించి వివరిస్తూ సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, తహసిల్దార్ దశరథ నాయక్, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఆంథోని, ఆయా శాఖల అధికారులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, బిఆర్ఎస్ పలు విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీసీలకు లక్ష రూపాయల ప్రకటన కేసిఆర్ ఎన్నికల స్టంట్

## -ధాన్యం కొనుగోళ్ళు లేక రైతుల ఇక్కట్లు పట్టించుకోని సర్కార్

*భువనగిరి, ప్రభాతవార్త :*

చేతివృత్తుల వారైనా ఎంబీసీలకు ముఖ్యమంత్రి లక్ష రూపాయల ప్రకటన ఎన్నికల స్టంట్‌గా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. శనివారం రాజీవ్ యూత్ క్విజ్ ప్రోగ్రాంపై మీడియా సమావేశంలో కుంభం మాట్లాడుతూ .. 10 సంవత్సరాల నుండి బీసీలను పట్టించుకోకుండా ఎన్నికల ముందు లక్ష రూపాయల ప్రకటన చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఎంబీసీల కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లను నిధులను కేటాయించి అందులో నుండి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని ప్రభుత్వం ఇప్పుడు బీసీలకు లక్ష రూపాయలు ఇస్తా అనడం మరొకసారి బీసీలను మోసం చేయడమేనని అన్నారు.



వర్షాకాలం నారుమల్లు ప్రారంభమవుతున్న కల్లాల్లో ధాన్యం కొనుగోలు కాక ఎండకి వానకు తడిసి మొలకెత్తిని పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. పలు సమస్యలతో రైతులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మాత్రం దశాబ్ది ఉత్సవాల పేరిట జిల్లాకు కోటి రూపాయలు కేటాయించి దావత్తులు చేస్తూ మసాజ్ చేస్తుందని విమర్శించారు. దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితులను మోసం చేస్తున్నారని ఇదే తరహాలో గొల్ల కురుమలను మత్స్యకారులతో పాటు బీసీలను ప్రభుత్వం మోసం చేస్తుందని కేటీఆర్ నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికల్లో గుణపాఠం చెప్తారని అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాయిగిరిలో సుమారు 2వేల ఎకరాలు భూములు ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి చేసిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులను బేషరతగా విడుదల చేయాలని లేనిపక్షంలో హై కోర్టుకు వెళ్లడానికి వెనకాడేది లేదని అన్నారు. రాజీవ్ యూత్ క్విజ్ ప్రోగ్రాం ప్రతి గ్రామం నుండి బూత్ స్థాయిలో యువతి యువకులు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం క్విజ్ ప్రోగ్రాం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నజీర్, కుక్కదువ్వు సోమయ్య, కోట పెద్ద స్వామి, కృష్ణయాదవ్, తాడూరి నరసింహ, పిట్టల బాలరాజు, నుంచు నాగయ్య, అంగడి నాగరాజు, బిస్కుంట్ల సత్యనారాయణ, నిఖిల్, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బుర్రు చంద్రయ్యకు నివాళ్లు అర్పించిన సిపిఎం నాయకులు

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



మండలంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ తండ్రి బుర్రు చంద్రయ్య శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంత మరణించడంతో సిపిఎ యాదాద్రి జిల్లా నాయకులు గోవిందాపురంలో శుక్రవారం రాత్రి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడే శక్తి బిడ్డను కన్నా గొప్ప వీరుడు తాఫీ కార్మిక సంఘంలో చంద్రయ్య చురుకైన సేవలు అందించారని అతనికి అంతిమ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జాంగిర్, జిల్లా కార్మిక సంఘం నాయకులు మాటూరి బాలరాజు గౌడ్, దాసరి పాండు, జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లు యాదగిరి, మండల నాయకులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్ రాజు, కో ఆప్షన్ ఎంపీటీసీ సభ్యులు ఆంథోని చంద్రయ్యకు నివాళులర్పించారు.

# వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన మండల వైద్యాధికారి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

మండలంలోని వాసాలమర్రి గ్రామంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని శనివారం మండల వైద్యాధికారి సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో వ్యాధి నిరోధక టీకాలు ఎంతమంది తీసుకున్నారో రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి వారి ఆరోగ్యాన్ని రక్షించే బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజయ్య, జానీ పాషా, ఏఎన్ఎం సువాసిని, ఆశా వర్కర్లు, పలుగుల హంస వేణి, పలుగుల విమల తదితరులు పాల్గొన్నారు.



# స్వాగత్ రెసిడెన్సీ లగ్జరీ డీలక్స్‌నూతన ప్రారంభోత్సవం చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంఎల్ఎ రవీంద్ర కుమార్

కొండమల్లేపల్లి, జూన్ 10 (ప్రభాతవార్త)

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్డులో విష్ణు షాపింగ్ నందు అధునాతనమైన సౌకర్యాలతో అందరికీ అందుబాటులోకి స్వాగత్ రెసిడెన్సీ లగ్జరీ డీలక్స్ రూమ్స్‌ను విష్ణు షాపింగ్ మాల్ యాజమాన్యంతో కలిసి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంఎల్ఎ రవీంద్రకుమార్ స్వాగత్‌రెసిడెన్సీ నూతనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు విష్ణు షాపింగ్ మాల్ స్వాగత్ రెసిడెన్సీ లగ్జరీ అండ్ డీలక్స్ రూమ్స్ ప్రజలకు అత్యంత సౌకర్యవంతమైన హైదరాబాద్ తరహాలో సువిశాలమైన పార్కింగ్ అదునాతనమైనటువంటి సౌకర్యాలతో లగ్జరీ అండ్ డీలక్స్ రూములు ప్రారంభించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ విష్ణు షాపింగ్ మాల్, వ్యాపార కమర్షియల్ ధోరణితో కాకుండా ప్రజల యొక్క అవసరాలను అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని విష్ణు షాపింగ్ మాల్ స్వాగత్ రెసిడెన్సీ యాజమాన్యానికి సూచించారు. అనంతరం ఎంఎల్ఎ రవీంద్రకుమార్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణాన్ని వాణిజ్యపరంగా అభివృద్ధి చేస్తున్న విష్ణు షాపింగ్ మాల్ యాజమాన్యం పానుగంటి మల్లయ్య, చీదెళ్ల వెంకటేశ్వర్లు, వనపర్తి మురళి, దొడ్డి వెంకటేశ్వర్లు, దొడ్డి సుధాకర్, సముద్రాల జ్ఞానేశ్వర్, ఇస్లావత్ దేశిరామ్, శీల వెంకటేష్, శీల మధు, చిత్తనూరు శ్రీనివాస్, చిత్తనూరి కిరణ్‌కుమార్; చీదెళ్ల మనోహర్; నీల పాండవయ్య, చీదెళ్ల మనోజ్; గోవిందు శేఖర్; మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపిపి జాన్ యాదవ్, ప్రతాప్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, శిరందాసు కృష్ణయ్య, వల్లపురెడ్డి, వడ్త్య దేవేందర్ నాయక్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, కేసాని లింగారెడ్డి, పసునూరు యుగేందర్ రెడ్డి, గంధం సురేష్; ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ముఖ్య నాయకులు పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

తిరుమలగిరి 10 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మున్సిపాలిటీలోని మాలిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వంగాల దేవయ్యతో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో హైదరాబాదులో శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కంపచెట్లను తొలగించండి

చండూరు,10జూన్,(ప్రభాతవార్త):



చండూరు నుండి శిర్దపల్లికి వెళ్లే దారి డాంబర్‌రోడ్డు వెంట కంపచెట్లు ఎత్తుగా పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా గుంపుగా కమ్ముకున్నాయి.దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.కనీసం మనుషులు ఎదురుగా వచ్చినా కనిపించకుండా బలంగా చెట్లు పెరగటంతో ఎదురుగా వచ్చే వాహనాలు హారన్‌కొడితేనే పక్కకు జరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.సుమారు 2 సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల చెట్లు బాగా పెరిగాయని స్థానికులు వాపోతున్నారు తక్షణమే అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## గంగిడి మనోహర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

చండూరు,10జూన్,(ప్రభాతవార్త):

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ప్రజా సంగ్రామ యాత్ర ప్రముఖ్ డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చండూరు మున్సిపల్ కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా కార్యకర్తలకోసం పనిచేసే నిబద్ధత కలిగిన నాయకుడు మనోహర్‌రెడ్డిఅని, పార్టీ సూచన



మేరకు తన అసెంబ్లీ స్థానాన్ని సైతం త్యాగం చేసిన నిస్వార్థ నాయకుడని కొనియాడారు. అలాంటి నాయకుడి ఆధ్వర్యంలో సంగ్రామయాత్ర విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు.భవిష్యత్తులో ఆయన ఉన్నతపదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసాల జనార్ధన్‌రెడ్డి, యువమోర్చా రాష్ట్ర నాయకులు పిస్సింటి నరేందర్‌రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శులు నకిరేకంటి లింగస్వామి, ముదిగొండ ఆంజనేయులు, తడకమళ్ల శ్రీధర్, వందుల సత్యం గౌడ్,యువమోర్చా అధ్యక్షులు సోమ శంకర్, మాదగోని స్వామి, సోషల్ మీడియా కన్వీనర్ కారింగు సాయి, గంజి విజయ్, రాపోలు జగదీష్, వీరేశం,శంకర్, ఇరిగి చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో దశాబ్ది ఉత్సవాల ర్యాలీ

తిరుమలగిరి 10 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, కమిషనర్ దండు శ్రీను, కౌన్సిలర్లు శ్రీలత, సరళ, జ్యోతి, సరిత, ప్రియలత, కో ఆప్షన్ మెంబర్ షకీల్, మండల నాయకులు నరోత్తంరెడ్డి, కుదురుపాక రాములు, మన్నె లక్ష్మణ్, సందీప్ నేత, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ I పరీక్ష యుపిఎస్‌సికి అప్పగించాలి

నేరేడుచర్లటౌన్ జూన్ 10 (ప్రభాతవార్త)

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్-1 పరీక్షను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు నిర్వహణబాధ్యతలు అప్పగించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను కోరారు. ఆయన శనివారం నేరేడుచర్ల మండలం బూర్గులతండాలో నిర్వహించిన ఏఐవైఎఫ్ సమావేశంలో మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీలతో, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. లోపభూయిష్ఠంగా పోటీ పరీక్షల నిర్వహణలో విఫలమై ప్రశ్న పత్రాల లీకేజీలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. ఒకవైపు ప్రశ్న పత్రాల లీకేజీలకు సంబంధించిన నిందితుల విచారణ దర్యాప్తు పూర్తి జరగకుండానే, కమిషన్‌లో ఉన్న లీకేజీల దోషాలను తొలగించకుండానే తిరిగి పరీక్షలను నిర్వహించడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు మాలోతు పవన్, మాలోతు లాల్, మాలోతు రవి, రాము, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రాష్ట్రాలు తెలంగాణవైపే చూస్తున్నాయి

## ..గట్టుప్పల్‌లో ఘనంగా సుపరిపాలనా దినోత్సవం

చండూరు/గట్టుప్పల,10జూన్,(ప్రభాతవార్త):

తెలంగాణ వచ్చాక సిఎం కెసిఆర్ చేపట్టిన తెలంగాణ పరిపాలనను ఇతర రాష్ట్రాలు,ప్రజలు నాయకులు మెచ్చుకుంటున్నారని,అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గట్టుప్పల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.ఇతర పార్టీల నాయకులు సైతం తమ పరిపాలనకు ఆకర్షితులవుతున్నారని,బయటికి విమర్శించాలి కాబట్టి విమర్శిస్తున్నారనిలోపల మాత్రం మెచ్చుకుంటున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మంత్రులు క్షేత్రస్థాయిలో పరిపాలనను చూసి కితాబిస్తున్నారని,కానీ ఢిల్లీ వెళ్లినాక భౌభౌమంటూ మొరుగుతున్నారని ఎద్దేవా చేశారు. సుపరిపాలనలో భాగంగా గట్టుప్పల నూతన మండలం సిద్ధించిందని ,అలాగే చండూరు రెవెన్యూ డివిజన్‌గా మారబోతుదంటూ వెల్లడించారు. తెలంగాణ పథకాలనే పక్క రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని తెలిపారు.గీత కార్మికుల కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చాకే మునుగోడు ఫ్లోరైడ్ భూతంనుండి విముక్తి పొందిందన్నారు.తెలంగాణ ప్రభుత్వాన్ని, సిఎం కెసిఆర్‌ను విమర్శించే వారు 2014కంటే ముందు పరిస్థితులను గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. అనంతరం తెరుటపల్లి ,నామాపురం గ్రామాల మధ్య 48లక్షలతో రోడ్డు పునర్దుద్దరణ, ఖమ్మంగూడెం నుండి శేర్‌గూడెం వరకు 68లక్షలతో ,కొండాపురం నుండి కొంపల్లి వరకు




1.68లక్షలతో రోడ్డు పునరుద్దరణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిదంగా శేర్‌గూడెం నుండి మద్దివారి గూడెం మధ్యలో 34 లక్షలతో కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పల్లె కళ్యాణి, జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం,తహసీల్దార్ లావణ్య, ఎంపిడివో యాకూబ్ నాయక్, ఏఈ రమేష్, సర్పంచ్ ఇడం రోజా,ఎంపిటిసిలు చెరుపల్లి బాస్కర్, అవ్వారి గీతా శ్రీనివాస్, ఎంపిటిసి గొరిగ సత్తయ్య, బొమ్మరబోయిన వెంకన్న, ఇడెం కైలాసం, అచ్చిన శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన విష్ణుసహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు జూన్ 10 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా విష్ణుసహస్రనామ పారాయణములు, పంచామృతఅభిషేకములు, కుంకుమార్చనలు, పల్లకీసేవలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు ఘనంగాజరిగాయి. ఈ కార్య క్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

## వికలాంగులకు ఫించన్ పెంచిన సందర్భంగా కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

తిప్పర్తి, జూన్10, (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసిఆర్ వికలాంగులకు రూ. 3016 నుండి రూ. 4116 ఫించన్ పెంచిన సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని నల్లగొండ శాసనసభ్యులు కంచర్లభూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన వికలాంగులు కేసిఆర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో అధికారం వస్తే మేము వికలాంగులకు వృద్దులకు వితంతువులకు ఫించన్లు ఇస్తామని మాయ మాటలు చెబుతూ వస్తా ఉన్నారు. మేము ఒకటే ప్రశ్నిస్తా ఉన్నాం మీరు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో వికలాంగుల పింఛన్ రూ. 4116 పెంచి తెలంగాణ రాష్ట్రాలలో వికలాంగుల ఫించన్ రూ. 4116 పెంచి ఓట్లు అడగాలని ఈ సందర్భంగా హెచ్చరిస్తా ఉన్నాం. ఈ రాష్ట్రంలో కేసిఆర్ నాయకత్వంలో మూడోసారి ఏర్పాటు చేయడం కోసం జరిగేటువంటి ఎన్నికల యుద్ధంలో వికలాంగులం తోడుంటామని రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర



ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. నల్లగొండ అభివృద్ధి ప్రధాత, కంచర్ల భూపాల్‌రెడ్డి జెండా ఎగరవేయడంలో గతంలో ఏ రకంగానైతే పని చేసామో ఈసారి కూడా అదే విధముగా ఎమ్మెల్యే గెలుపు కోసం నిరంతరం పనిచేస్తామని ఈ సందర్భంగా మేము తెలియజేస్తున్నాము. వికలాంగుల ఐక్యవేదిక నాయకులు కందుల లక్ష్మయ్య, కంచర్ల అంజిరెడ్డి, గుండెబోయిన ఉపేందర్, బుచ్చి రాములు, బోగరాజు జానీ, స్వప్న, నక్క సైదులు, కొత్తపల్లి పిచ్చయ్య, సోమయ్య, సత్తయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శివ శివయ్య మృతి

జాజిరెడ్డిగూడెం 10 (ప్రభాతవార్త



జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శివ శివయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి శివయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మినారాయణ, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మండల నాయకులు వినయ్, శిగ వెంకన్న, నిమ్మలగోటి అబ్బులు, వజ్జ సైదయ్య, చెన్నబోయిన వీరయ్య, పగిడిమర్రి శేఖర్, కొమ్ము విజయ్, శిగ శ్రీను, శిగ రవి, శిగ శ్రీకాంత్, శిగ రవికుమార్, సూరు యాదగిరి తదితరులు ఉన్నారు.

## కిషన్ నాయక్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

### ..2వేలమంది తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

దేవరకొండ,10జూన్,(ప్రభాతవార్త):
తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తీసుకురావడానికి సీఎల్పీనేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు అఖిలభారత ఆదివాసి కాంగ్రెస్ కోఆర్డినేటర్,టిపిసిసి సభ్యులు నేనావత్ కిషన్ నాయక్ దంపతులు 2వేల మంది కార్యకర్తలతో ఘన స్వాగతం పలికారు. దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలో నాలుగురోజులుగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పూర్తి చేసుకుని శనివారం దేవరకొండ పట్టణానికి చేరుకుంది.మైనంపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని హెచ్ఆర్‌డి కాలేజ్ ముఖ ద్వారం వద్దకు భట్టి విక్రమార్క రాగానే డప్పు మేళాలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ జిందాబాద్,భట్టి విక్రమార్క నాయకత్వం వర్ధిల్లాలి అంటూ హోరెత్తిస్తూ పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. అనంతరం కిషన్ నాయక్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు హాజరై భట్టి అడుగులో అడుగు వేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. నాయకులు, మహిళలు మంగళహారతులతో



స్వాగతం పలికారు.దారి పొడవునా డప్పు కళాకారులు, కోలాటాలు,ఆటపాట విన్యాసాలతో ప్రజలను ఆకట్టుకున్నారు.అనంతరం నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని,నిరుపేదల ఆకాంక్షలు నెరవేరతాయని,దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. భట్టి పాదయాత్రతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థికసాయంగా బియ్యం అందజేత

నూతనకల్ 10 (ప్రభాతవార్త



మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన వీరబోయిన సందీప్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు వారికి సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యాన్ని, గ్రామశాఖ అధ్యక్షుడు తాడూరి సైదులు 25 కేజీల బియ్యం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5000 ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో చౌగాని యాదగిరి, గుండు లింగయ్య, బాషిపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎంపిపి భగవాన్‌నాయక్ జన్మదిన వేడుకలు

పెద్దవూర, జూన్ 10 (ప్రభాతవార్త):



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రంలో తిరుమలగిరిసాగర్ ఎంపిపి అంగోత్ భగవాన్‌నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు రవినాయక్, కెకెతండా సర్పంచ్ బాణవత్ శంకర్‌నాయక్, నాయనవానికుంట తండా సర్పంచ్ జానీవెంకటేశ్వర్లు, రమావత్ రవినాయక్, వినోద్‌నాయక్, బాలునాయక్, బలవర్ధిరాజు, చంద్రశేఖర్, డీలర్ వెంకటేశ్వర్లు, సేవానాయక్, కృష్ణా, రవీందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమెల్యే భగత్

పెద్దవూర, జూన్ 10 (ప్రభాతవార్త):



బిఆర్ఎస్ పార్టీ వెలమగూడెం వార్డ్‌మెంబర్ కాటం రమేష్ గారి తమ్ముడు కాటం సైదులుగౌడ్ రాజేశ్వరీల వివాహ మహోత్సవమునకు పెద్దవూరలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో హాజరై బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పక్షపాతి యంగ్ అండ్ డైనమిక్ నాగార్జునసాగర్ అభివృద్ధి ప్రదాత, నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో జడ్పీటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ గుంటుక వెంకటరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందారెడ్డి, డివిఎన్‌రెడ్డి, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు నాగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్మారెడ్డి, శ్రీకర్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మెండె సైదులు, వెల్మగూడెం సర్పంచ్ శ్రీనుయాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగరాజు, గంగాధర్, ఇతర బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

తిరుమలగిరి 10 (ప్రభాతవార్త
బడుగు బలహీన వర్గాల నాయకుడు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం మజ్జిగ



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సి న కాస్మోటిక్ చార్జీలు, ఫీజు రీయంబర్స్ మెంట్, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి కుల వృత్తులకు ఆర్థికంగా చేయూతనివ్వాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బిసిల చైతన్యయాత్రలు, సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలలో చైతన్యాన్ని నింపుతూ అధికారమే లక్ష్యంగా తన జీవితాన్ని త్యాగం చేస్తూ బడుగు బలహీన వర్గాల కోసం అను నిత్యం ప్రజలక కోసం పరితపిస్తున్న నాయకుడు జాజుల శీనన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, ఎల్సోజు చంటి చారి, కొత్తగట్టు మల్లయ్య, పత్తేపురం యాదగిరి, అంబటి మహేష్‌గౌడ్, కాసాని శ్యామ్ యాదవ్, శీలం ఉపేందర్‌గౌడ్, వంగరి బ్రహ్మం, తాళ్లపల్లి లింగయ్యగౌడ్, ముద్దంగుల యాదగిరి, గణేష్‌తో పాటు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలి

ఆలేరు, జూన్ 10, (ప్రభాతవార్త):
కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లో ఇందిరా కాంగ్రెస్ భవనంలో తెలంగాణ ఇంచార్జి మాణిక్యం ఠాగూర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని జనగాం ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ నేతల్లో ఫుల్ జోష్ వచ్చిందని చెప్పాలి. ప్రతి బూత్ స్థాయి కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని, కేసీఆర్‌కు ఓటమి భయం పుట్టుకుందని అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హయంలో కాంగ్రెస్



పార్టీ ఆధ్వర్యంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా ముగ్గుల పోటీలు

నేరేడుచర్లటౌన్ జూన్ 10 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీల విజేతలకు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు తల్లి వల్లంశెట్ల రంగమ్మ జ్ఞాపకార్థం బహుమతులుప్రదానం చేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన 8 మంది విజేతలకు ఈనెల 16న నిర్వహించే పట్టణ ప్రగతిదినోత్సవంలో ప్రశంసాపత్రాలు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, కౌన్సిలర్లు షేక్ బాషా, అలక సరిత సైదిరెడ్డి, వేమూరి నాగవేణి నారాయణ, కుంకు సులోచన శ్రీనివాసరావు, మేనేజర్ ఎడవెల్లి అశోక్‌రెడ్డి, మున్సిపాల్టీ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మానవీయతకు నిలువుటద్దం కెసిఆర్

తుంగతుర్తి 10 (ప్రభాతవార్త)

దివ్యాంగులకు పింఛన్ల పెంపు నిర్ణయం ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ ప్రభుత్వ మానవీయతకు నిలువుటద్దం అని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం రూ.3116 పింఛన్ నుండి రూ.1000 పెంచిన సందర్భంగా (4116) శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వికలాంగులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో దివ్యాంగుల పింఛన్‌ను మరో రూ.1000 పెంచడం ఆనందంగా ఉందని తెలియజేస్తూ దివ్యాంగుల తరఫున సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం దివ్యాంగులకు ఎంతో ఆర్థిక భరోసాను కల్పిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలన దివ్యాంగులకు ఒక స్వర్ణ యుగం అని ఆసరా పెన్షన్లతో దివ్యాంగులకు ఒక భరోసా కల్పించి వారిలో ఆత్మవిశ్వాసం నింపారన్నారు.



ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, గానుగుబండ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, గుండగాని రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మెన్ రమేష్‌గౌడ్, గోపగాని శ్రీనివాస్, గుండగాని దుర్గయ్య, శ్రీహరి, తడకమల్ల రవికుమార్, పోలేపాక పరమేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, వికలాంగులు మధు, ఉపేందర్, అంజయ్య, రామేశ్వరి, యాకమ్మ, ధనమ్మ, నాయకులు రమేష్, ఉప్పలయ్య, సైదులు, భాస్కర్ పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ల ద్వారా సత్వర న్యాయం

హుజూర్‌నగర్ జూన్ 10 (ప్రభాతవార్త)

లోక్ అదాలత్‌లో రాజీపడటం ద్వారా సత్వర న్యాయాన్ని పొందవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ తెలిపారు. శనివారం కోర్టులో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దశాబ్దాల కాలంపాటు కోర్టుల చుట్టూ తిరిగినా లభించని ఉపశమనం లోక్ అదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం మూలంగా కొన్ని నిమిషాల వ్యవధిలోనే 100శాతం ఉపశమనం పొందవచ్చన్నారు. లోక్ అదాలత్‌లో జారీ కాబడిన అవార్డ్ అంతిమమైందని దానిపై అప్పీల్‌కు వెళ్లే అవకాశం లేదన్నారు. దావా కోర్టులో దాఖలు చేసేసమయంలో కక్షిదారులు కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా తిరిగి పొందవచ్చన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని లోక్ అదాలత్‌ద్వారా కేసులను రాజీ చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు. క్షణికావేశాలకులోనై నేరాలకుపాల్పడి కోర్టుల చుట్టు తిరుగుతూ ఆర్థిక, మానసిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కక్షిదారులు క్షణికావేశాన్ని అదుపులో ఉంచుకో వాలన్నారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుల నుఆశ్రయించడం ద్వారా కోర్టు లపై పెండింగ్‌కేసుల పెనుభారం మోపినట్లు ఉందన్నారు. చిన్న చిన్న విషయాలను గ్రామస్థాయిలో పెద్ద మనుషుల మధ్యవర్తిత్వం ద్వారా రాజీ చేసుకోవాలని సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో 70 క్రిమినల్ కేసులు, 3 సివిల్ కేసుల్లో కక్షిదారులు రాజీపడగా కేసులను కొట్టివేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 350మందిపై కేసుల్లో రూ.7లక్షలుజరిమానా రూపంలో కక్షిదారులు కోర్టుకు చెల్లించారు. కాగా హుజూర్‌నగర్ స్టేట్‌బ్యాంక్‌వారు లోక్ అదాలత్‌కు వచ్చిన కక్షిదారులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేశారు. లోక్ అదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జున, షేక్ సైదాహుస్సేన్, సిఐ రామలింగారెడ్డి, వలువురు జూనియర్, సీనియర్ న్యాయవాదులు, కోర్టుపరిధిలోని 7 పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు, న్యాయశాఖ, మండల న్యాయసేవా సంస్థ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# యాదవ సంఘం భవనానికి భూమి పూజ

బీబీనగర్, జూన్ 10 (ప్రభాతవార్త)

బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడ గ్రామంలో యాదవుల సంఘం భవనానికి భూమిపూజా కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, ఉప సర్పంచు రాపాక జంగయ్య, యాదవ సంఘం నాయకులు దండెబోయిన స్వామి, మాజీ సర్పంచులు ఆల్వ సత్తిరెడ్డి, మంచాల యాదగిరి, గన్నెబోయిన సత్యనారాయణ, సుమన్‌రెడ్డి,పాలకవర్గ సభ్యులు మాధవి బాలరాజు, రాజేశ్వరీ, నాగమని, దుర్గయ్య, ఎల్లయ్య, చంద్రయ్య, స్వామి, పాండు, మల్లయ్య, నర్సింహా, మల్లేశం, దస్‌రాజు, మల్లేశం, సత్తయ్య, ముత్తయ్య తదితరులున్నారు.



## గ్రామదేవతల విగ్రహాలు ఊరేగింపు

చిలుకూరు, జూన్ 10 (ప్రభాతవార్త ;



మండలకేంద్రంలోని పాత చిలుకూరులో నూతనంగా పనర్ నిర్మించిన నాబిశిల, ముత్యాలమ్మ, గణపతి, మహాలక్ష్మీమ్మ, మద్దిరావమ్మ, మారెమ్మ తల్లి విగ్రహాలను శనివారం పాత చిలుకూరు, హరిజనవాడలో గ్రామోత్సవం దేవాలయాల కమిటీ వివిధ కులాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్త చిలుకూరులోని బస్టాండ్ సెంటర్‌లో శ్రీ అభయాంజనేయ స్వామి నూతన దేవాలయంతో పాటు జీవధ్వజ స్థంభ ప్రతిష్టాపాణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జె,జె నగర్ కాలనీలో హరిజనవాడ ప్రజలు సత్తెమ్మ, ముత్యాలమ్మ తల్లి దేవాలయాల నూతన పూన నిర్మాణ కార్యక్రమాలు చెపట్టారు. దేవాలయాల ప్రతిష్టాపణ మహోత్సవ కార్యక్రమాలు ఏర్పాట్ చెయ్యడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెకొంది

## దశ దిన కర్మలో పాల్గొన్న ఎంపి ఉత్తమ్

చిలుకూరు, జూన్ 10 (ప్రభాతవార్త ;



మండలంలోని సీత్లాతండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూనావత్ బాలాజీ దశ దిన కర్మలో ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ మాజీ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి పాల్గొని మృతుని చిత్ర పటానికి పూలమాల వేచి ఘనంగా నివాళులర్పించిరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలాజీ కుటుంబానికి అండగాఉంటామన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని బాలాజీ కుటుంభ సబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యరకమంలో శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్‌కె సోందు తదితరులున్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నూతనకల్ 10 (ప్రభాతవార్త



దివ్యాంగుల ఆసరా పింఛన్ వెయ్యి రూపాయలు పెంచిన సిఎం కెసిఆర్ చిత్రపటానికి శనివారం మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకులు నేండ్రా మల్లారెడ్డి, స్థానిక ఎంపిటిసి పన్నాల రామ మల్లారెడ్డి మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల జీవితాలను పట్టించుకోలేదని పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కోసం కెసిఆర్ అను నిత్యం నూతన పథకాలను అమలు చేస్తూ అభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దం వెంకటరెడ్డి, వికలాంగుల నాయకులు ఇమ్మారెడ్డి నవీన్‌రెడ్డి, నారాయణ, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రీతం

*నాగారం 10 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సహకార బ్యాంక్ డైరెక్టర్ పంది అవులయ్య తండ్రి పంది పెద్ద మల్లయ్య ఆకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మెన్ నాగరి గారి ప్రీతం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.నరేష్, ఫణిగిరి గ్రామశాఖ అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి నాతి పద్మ వీరమల్లు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కరుణాకర్, సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాను యాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్ రావుల సత్తయ్య, వార్డుమెంబర్స్ రమేష్, మంజుల వెంకన్న, జనార్ధన్, లక్ష్మికాంత్, వెంకన్న, సురేష్, అఖిల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు

*నాగారం 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం నుండి ప్రభుత్వ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతనం ఎంపిపి కూరం మణి వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన సంస్కరణల ద్వారా ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలకు దగ్గరగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాన్ని తెలియజేయాలన్నారు. వివిధ శాఖలను పునర్ వ్యవస్థీకరణ చేయడం వల్ల ప్రజలకు అనేక సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల, తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపిడిఓ శోభరాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

*నాగారం 10 ప్రభాతవార్త*



మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని సామాజిక కార్యకర్త వేర్పుల సుకుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల పరిధిలోని బిక్కేరు వాగు నుండి రోజుకు సుమారు 50 నుంచి 60 ఇసుక ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నాయని అన్నారు. ఈ విషయంపై 100కి పలుమార్లు ఫిర్యాదు చేసిన వారు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలవారిగా మామూళ్లు ఇచ్చే ఇసుక ట్రాక్టర్లను పోలీసులు వదిలిపెడుతూ పేరబోయినగూడెం గ్రామస్తులకు చెందిన ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసులు నమోదు చేసి వ్యక్తిగత కక్షలకు పాల్పడుతూ అధికారులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి బిక్కేరు వాగు నుండి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరారు.

## వెంకిర్యాలలో ఆర్టీసి బస్టాండ్ ప్రారంభం

*బీబీనగర్, జూన్ 10 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో నూతనంగా నిరి ్మంచిన బసా ్టండ్‌ను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం ప్రారంబించారు. ఈ సదంర భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుదాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు అరిగె సుదర్శన్, ఎంపిటిసి గండు వసంత బస వ్యయ్య, ఉప సర్పంచు కొండూరు వెంకటేశం, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, సతీష్, మల్లేవం, వెంటకేశం, స్వరూప మైసయ్య, రఘుపతి, రాకేష్, బాలరాజు, గణేష్, పెద్దరాములు, చెరుకు కుమార్, మల్లేశం తదితరులున్నారు.

## మహిళా మెడల నుంచి పుస్తెల తాడు చోరీ

*బీబీనగర్, జూన్ 10 ప్రభాతవార్త*

మహిళా మెడలో నుంచి పుస్తెల తాడు అపహారించుకెళ్లిన సంఘటన శనివారం గూడూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దంతూరి వాణి గ్రామంలో మధా ్యహ్నం సమయంలో వీధుల్లో నడుచుకుంటూ వెళ్తుంది. గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి ఆమె మెడలో ఉన్న 4 తులాల బంగారు పుస్తెల తాడు చోరీ చేసుకుని వెళ్లినట్లు తెలిపారు.

## వెంకిర్యాల గ్రామంలో అన్నదానం

*బీబీనగర్, జూన్ 10 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మూల విరాట్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి శనివారం అన్నప్రసాద వితరణలో భాగంగా అన్నదానం నిర్వహించారు. స్వామి వారి గోపురం, విమాన గోపురం నిర్మాణాల కోసం విరాళంగా రూ.50116లను హైద్రాబాద్‌కు చెందిన మల్లెల సునంద, మల్లెల సాయి చైతన్య, రాఘవ సిద్ధార్థ, విద్యా భవాణి, సహస్ర దీపిక ధనవి, మిషిత తదితరులున్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా చేస్తాం

*చౌటుప్పల్, జూన్ 10 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక 11 వ వార్డులో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పరిశీలించారు. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, గ్రాంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణ బాలక్రిష్ణ, సుల్తాన్ రాజు, తాడూరి శిరీష పరమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, తిరందాసు ధనుంజయ్య, గోశిక రవి, సందగళ్ల నాగరాజు, పోలోజు శ్రీనివాసచారి,

## ఈనెల 15లోపు గురుకుల కాలేజీలో దరఖాస్తు చేసుకోవాలి

*దామరచర్ల జూన్ 10 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన దామరచర్లలోని గిరిజన సంక్షేమ బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశం కొరకు ఈనెల15లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ పి.మంగ్తానాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల 10వతరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఎంఈసి, సిఈసి గ్రూప్‌లలో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*నాగార్జున సాగర్, జూన్ 10, ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున విజయపురికాలనీ టౌన్ పోలీస్ స్టేషన్ పరధిలో చోటుచేసుకుంది. విజయపురి టౌన్ ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం సోలా ఉదయ్ (23) బైక్ పై శుక్రవారం హిల్‌కాలనీ నుండి పైలాన్ కాలనీ వస్తుండగా సమాధుల వద్ద బైకు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన పొదల్లోపడిపోవడంతో ఉదయ్‌కి తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం ఉదయం రోడ్డు ప్రక్కన పడి ఉన్న వ్యక్తిని వాహనాన్ని స్థానికులు గమనించడంతో కాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుని తండ్రి శ్రీను నాగార్జునసాగర్ డ్యాం ఎన్.ఎం.ఆర్ ఉద్యోగిగా పనిచేయడంతో ఇతరు అందరికి సుపరిచితం. స్థానిక పాఠశాలలో చదవడంతో అతని మిత్రులు ఈ సంఘటన తెలవగానే తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యారు. ఉదయం మృతదేహాన్ని వారి స్వగ్రామం తమిళనాడుకు తరలించారు. మృతుడి సోదరుడు సూర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విజయవంతంగా పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర

*దేవరకొండ,10జూన్,ప్రభాతవార్త:*



దేవరకొండ నియోజకవర్గంలో సీఎల్పీనేత భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నాలుగురోజులుగా విజయవంతంగా కొనసాగుతోందని, రానున్న రోజుల్లో దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయంఅని టిపిసిసి మెంబర్, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యానాయక్ అన్నారు. శని

వారం దేవరకొండకు చేరుకున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భట్టి విక్రమార్కతో పాటు బిల్యానాయక్ అడుగుల్లో అడుగు వేశారు. భట్టి విక్రమార్క స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. భట్టి విక్రమార్కతో నాలుగు రోజులు పాదయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందని బిల్యానాయక్ తెలిపారు.

# లోక్ అదాలత్ ద్వారానే కేసుల సమస్యలు సత్వర పరిష్కారం

తుంగతుర్తి 10 ప్రభాతవార్త

లోక్ అదాలత్ ద్వారానే కక్షిదారులకు కేసుల సమస్యలు సత్వరమే పరిష్కరించబడి న్యాయం జరుగుతుందని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రాచర్ల శాలిని అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జాతీయ అదాలత్‌ను న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో పాల్గొని మాట్లాడారు. కక్షిదారులు రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా కలిసి మెలిసి ఉండడం ద్వారానే శాంతి నెలకొల్పబడుతుందని అన్నారు. దీనివల్ల ఇరువురికి మేలు జరగడంతో పాటు సమాజ అభివృద్ధి జరుగుతుందని రాజీ అయ్యే కేసుల విషయంలో సత్వర న్యాయం లోక్ అదాలత్ లక్ష్యమన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రాజీ అయ్యే కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని వివరించారు. దీనివల్ల ఆర్థిక వ్యయ ప్రయాసలతో పాటు సమయం కూడా కలిసి వస్తుందన్నారు. రాజీ మార్గంతో కేసుల పరిష్కారం ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు గుగులోత్ రాజారాం, ప్రతాప్, బార్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, న్యాయవాదులు రణధీర్, వెంకటేశ్వర్లు, హరిచరణ్, చంద్రమౌళి, సతీష్, పూల్‌సింగ్ నాయక్, రవికుమార్, నాగరాజు, బాలకృష్ణ, వజీర్, మహేష్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, జూన్ 10 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎలికట్టె గ్రామానికి చెందిన గడిగల శ్రీను ఇటీవల మృతి చెందారు. శనివారం మృతుని నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ హాజరై శ్రీను చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షుడు నాగార్జున, నాయకులు యాదగిరి, చెరుకు సైదులు, కొండ వెంకన్న, క్రాంతి, లింగస్వామి, పెంటయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మమత మృతికి దైద నివాళి

చిట్యాల రూరల్, జూన్ 10 ప్రభాతవార్త

మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన గ్రామపంచాయితీ కారోబార్ బెలిజ అరుణ్‌కుమార్ సతీమణి బెలిజ మమత అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ శనివారం మమత మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, పాల జనార్ధన్, రామారావు, రాచమల్ల శ్రీను, నాగరాజు, చెరుకు యాదమ్మ, శంకరయ్య, శంకర్, గంగాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జిల్లాల ఏర్పాటుతో పరిపాలనా సౌలభ్యత

ప్రభాతవార్త. సూర్యాపేట



కాళేశ్వరం జలాలు జిల్లాలో ధాన్యపు రాశులు కురిపిస్తున్నాయని, కొత్త జిల్లాల ఏర్పాటుతో పరిపాలనా సౌలభ్యత కలిగిందని, దూరాభారం తగ్గడంతో పాటు అధిక వికేంద్రీకరణ జరిగిందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన సుపరిపాలన దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అధికారులు నిరంతరం శ్రమిస్తుండడంతో తక్కువ కాలంలో ఎక్కువ విజయాలను సాధించగలిగామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. విద్యుత్ వినియోగంలో, ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్‌రావు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## గొడుగుల పంపిణీ

సూర్యాపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా శనివారం ఆయన కుమారుడు సంకినేని వరుణ్‌రావు నడి రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటున్న వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు నడి రోడ్డుపై ఎండకు, వానకు వ్యాపారాలు చేసుకుంటున్న వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

సూర్యాపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త



జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం వాసవి క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో కోర్టు సమీపంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్, అదనపు న్యాయమూర్తులు, డిఎస్పీ నాగభూషణంలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలబోయిన నర్సయ్యయాదవ్, పలువురు న్యాయవాదులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆందోళన

చిట్యాల రూరల్, జూన్ 10 ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో శనివారం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గ్రామపంచాయితీ పాలకవర్గం అనర్హులకు, అధికార పార్టీకి చెందిన వారిని మాత్రమే అర్హులుగా గుర్తించి ఇళ్ల స్థలాలు, ఇస్తున్నారని, ఆరోపిస్తూ స్థలాల వద్ద గ్రామస్తులు బైటాయించి నిరసన తెలిపారు. గతంలో సుమారు 400 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి మళ్లీ ప్రభుత్వం తీసుకుందని, అట్టి స్థలాలు తమకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్‌గౌడ్ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని పేర్కొన్నారు. ఆదివారం నుండి ఇళ్ల స్థలాల కేటాయింపుకు ధరఖాస్తులు స్వీకరించి ఈ నెల 14న అర్హులైన వారి జాబితా ప్రకటించి 16న లాటరీ పద్ధతిలో ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తామని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు పేర్కొన్నారు.

## నూతన వధువరులకు ఆశీర్వాదం

నూతనకల్ 10 ప్రభాతవార్త



మండలంలోని ఎర్రపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్యగౌడ్ రెండవ కుమారుని వివాహంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరి గారి ప్రీతం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం సత్యనారాయణగౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న యాదవ్, కృష్ణయ్య, నారగాని యాకస్వామి, పసుల అశోక్ యాదవ్, చిర్ర శ్రీనాథ్, పసుల లింగయ్య, గణేష్, గౌతమ్, శ్రీనాథ్‌గౌడ్, శ్రీనివాసరావు, మాన్సింగ్ నాయక్, రామచంద్రు, కోడి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్లపై అవగాహన సదస్సు

తిరుమలగిరి 10 ప్రభాతవార్త

ఈ నెల 14 నుండి పాలిటెక్నిక్‌లో అడ్మిషన్లు మొదలవుతున్న సందర్భంగా విద్యార్థులకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోర్సు వివరాలు వాటి ప్రయోజనాల ఆన్‌లైన్ ఆప్షన్ మొదలగు విషయాలపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ రవిందర్ తెలిపారు. తిరుమలగిరి పాలిటెక్నిక్ కళాశాలలో 12వ తేది నుండి 14వ తేది వరకు ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహిస్తామని ఆయన అన్నారు. పాలిసెట్ 2023 క్వాలిఫైడ్ అయిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో హాజరై సందేహాలు ఉంటే సరి చూసుకోవాలని ఆయన సూచించారు.

## రచ్చబండను విజయవంతం చేయండి

తిరుమలగిరి 10 ప్రబాతవార్త

తెలంగాణ పౌర స్పందన వేదిక తుంగతుర్తి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో నేడు తాటిపాములలో జరిగే రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిపిఎస్‌వి జిల్లా అధ్యక్షులు ధనమూర్తి అన్నారు. శనివారం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ నర్సింహ్మారెడ్డి హాజరవుతున్నారని ఆయన చెప్పారు. విద్యా రంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ విషయాలను చర్చించి పరిష్కరించుకోవడానికి ఈ రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో ఆ గ్రామ సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్, ఎంపిటిసి ప్రవీణ్, టిపిఎస్‌వి తుంగతుర్తి ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు లక్ష్మయ్య, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపాలిటీలో దశాబ్ది ఉత్సవాలు

నాగార్జున సాగర్, జూన్ 10, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. నందికొండ మున్సిపల్ చైర్మన్ అనుష శరత్‌రెడ్డి మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు. వైస్ చైర్మన్ బిన్ని మాట్లాడుతూ సాగర్‌లో సంక్షేమ పథకాలతో పాటు సొంతింటి కలలను నెరవేర్చింది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డి, శరత్‌రెడ్డి, కౌన్సిలర్లు రమేష్ జి, రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు మోహన్ నాయక్, ఆదాస్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు గ్రామంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మమత మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత అంగన్వాడీ కేంద్రాలలో 2 ప్లస్ 3 ప్లస్ 4 ప్లస్ పిల్లలకు నర్సరీ ఎల్‌కెజి యూకెజి నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ హాస్పిటల్లో ప్రసవాల గురించి పోషకాహారం ఆరోగ్యం రక్తహీనత పైన తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ మమత, పంచాయతీ సెక్రెటరీ ప్రణవి, అంగన్వాడీ టీచర్స్ పద్మ, మమత, ఫీల్డ్ అసిస్టెంట్ జమున, ఆశ వర్కర్ గర్భవతులు బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు జలేంధర్ జన్మదిన వేడుకలు

### ఆశీర్వదించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు, బిఆర్ఎస్ మండల నాయకులు కోమల్ల జలేంధర్ జన్మదిన వేడుకలను శనివారం రోజున కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించగా, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జలేంధర్‌కు కేక్ తినిపించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రికి ధన్యవాదాలు తెలిపిన మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు జలేంధర్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



మరెల్ల రాము జన్మదినం సంద ర్భంగా గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో ఆర్ష ఫౌండే షన్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో నిరుపే దలకు, నిరాశ్ర యులకు శనివారం అన్నదానం నిర్వ హించారు. కార్యక్రమంలో ఆర్ష ఫౌండేషన్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు బూడిద హర్ష, గడప శ్రీకాంత్, వెంకటేష్, శ్రీనివాస్, రాజు, అనిల్ తదిత రులున్నారు. ఈసందర్భంగా సామాజిక వేత్త మద్దెల దినేష్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూమని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పని అన్నారు.

# రైతుల గోడు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదా...?

### -కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డా.సాయికుమార్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ధర్నాలు చేస్తున్నా వారి గోడును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డా. కుందారపు సాయి కుమార్ తెలిపారు. శనివారం మల్లాపూర్ మండలం లోని పాతదాంరాజ్‌పల్లి గ్రామంలో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాటా ్లడుతూ ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని అమ్ము కోవడానికి రైతులు నానావస్థలు పడుతు న్నారాని దుయ్య బట్టారు. ధాన్యం కొను గోలు కేంద్రాల నిర్వ హకులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను నిండా ముంచు తున్నారాని తెలిపారు. తీరా అమ్ము కున్న ధాన్యంకు 45రోజులైన డబ్బులు ఖాతాల్లో జమచే యకపో వడంతో రైతులు రోడ్డే క్కాల్సి న పరిస్థితి నెల కొందని ఇలాంటి



పరిస్థితుల్లో దశాబ్ది ఉత్స వాల పేరుతో ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేయడం చూస్తే ప్రభుత్వానికి రైతుల బాధలు కనిపించడం లేదా... కనిపించిన పట్టించు కోవడం లేదా... అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతుల బాధలను అర్థం చేసు కుని రైతే రాజు అని చెప్పుకు కాలం వెళ్ళదీస్తున్న సిఎం కెసిఆర్ ధాన్యం డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

## జిల్లా అధికారుల సమన్వయంతో జిల్లా అభివృద్ధి సాధ్యమవుతంది

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లా అధికారుల సమన్వయంతో జిల్లా అభివృద్ధి సాద్యమవుతుందని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా శనివారం జిల్ల సమీకృత కార్యాలయంలో సుపరిపాలన దినోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్స న్ మాట్లాడుతూ సుపరిపాలన అంటే అధికారులకు మాత్రమే పరిమితమైన అంశమని కొందరు భావిస్తున్నారని అన్నారు. ధరణి వలన భూసమస్యలు పరిష్కరం జరిగాయిని అన్నారు. జిల్లాలో కోత్త మండలు ఏర్పటు చేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. టిఎస్‌బిపాస్ వల భవన నిర్మాణ అనుమతులు సులభమై తక్షణమే అనుమతులు లభించబడం జరుగుతుందని అన్నారు. అన్ని రంగాలలో సుపారిపాలన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు, టెక్‌టైల్స్ కార్పొరేషన్ చైర్మన్ గుడూరి ప్రవిణ్, కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, మున్సి పల్ చైర్‌పర్స న్ జిందం కళ, గడ్డం నర్స య్య, అకునూరి శంకరయ్య, అర్‌డివో శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్ చారి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలన పాలన దినోత్సవం సిగ్గు చేటు

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణలో ఏం సాధించారని సుపరిపాలన దినోత్స వం నిర్వహిస్తున్నారని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ సుపరిపాలన దినోత్స వం జరుపుకోవడం సిగ్గు చేటని అన్నారు. టిఎల్‌పి ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని మేదరబస్తీలోని పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు అల్లెపు తిరుపతి అధ్యక్షతన తెలంగాణ అవినీతి పాలన దినోత్స వం పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు కంటే ఇప్పుడు తెలంగాణలో పూర్తిగా అవినీతి పెరిగిందని అన్నారు. దొరల రాజ్యం వచ్చేసిందని, తెలంగాణ రైతులు రెండు నెలల నుంచి పండించిన వడ్లను అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అయినప్పటికీ ప్రజాప్రతినిధులు గానీ, ప్రభుత్వం గానీ పట్టించుకోవడం లేదని అన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్ల భూస్వాములు, నిధులు పారిశ్రామిక వేత్తలకు, నియామకాలు అగ్రకులాల పిల్లలకు అందుతున్నాయని, పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు ఎలాంటి అవకాశాలు లేవని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాదాసి సాయి తేజ, అఖిల్ వర్మ, చెరుకు పైడి, జక్కం కవిత, పొన్నం రజిత తదితరులున్నారు.

## మహిళ మెడలో నుంచి పుస్తెల తాడు తెంపుకొని పరారయ్యేందుకు ప్రయత్నం

### - చైన్ స్నాచర్‌ను పట్టుకున్న స్థానికులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తిలక్‌నగర్‌లో శనివారం ఉదయం వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో నుంచి పుస్తెల తాడు తెంపుకొని ఓ చైన్ స్నాచర్ పరారయ్యేందుకు యత్నించాడు. ఉదయం 6.30గంటల సమయంలో స్థానిక పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్టపై వాకింగ్ చేస్తున్న పెద్దమ్మ నగర్‌కు



చెందిన ఈగ స్పందన మెడలో నుంచి మూడు తులాల బంగారం పుస్తెల తాడును సాగర్ రోడ్డుకు చెందిన సాగిరి భాను ప్రకాష్ అనే చైన్ స్నాచర్ బలవంతంగా తెంపుకొని పారిపోయేందుకు యత్నించాడు. దీంతో అక్కడి స్థానికులు వెంటనే అతన్ని పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ యాదవ్ చైన్ స్నాచర్ సాగిరి భాను ప్రకాష్‌ను అదుపులోకి తీసుకొని స్పందన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపారు.

## దివ్యాంగులచే కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

వీణవంక, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ దివ్యాంగులకు అదనంగా వేయి రూపాయలు పెన్షన్ పెంచడాన్ని హర్షిస్తూ శనివారం వీణవంక మండల కేంద్రంలో శ్రీ ఆదర్శ సాయి సేవ వికలాంగుల సంఘం అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వికలాంగులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్స య్య మాట్లాడుతూ.... వికలాంగులు పనులు చేయరాదు అందుకని వారిని దృష్టిలో పెట్టుకుని 4116 లు చేయడం సంతోషకరమన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోనే వికలాంగులకు న్యాయం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వికలాంగులు అంతా కేసీఆర్ కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, రాజమల్లు, శ్రీనివాస, రాజయ్య, చంద్రమ్మ, రాజిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ జోరు..పల్లె బేజార్

**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు**

**అక్రమార్జనకు వ్యాపారుల ఆసక్తి**

**నిబంధనలకు విరుద్ధంగా నిర్వాహకులు**

*శాలిగౌరారం 10 ప్రభాతవార్త*

బెల్ట్ షాపులు బార్లను తలపిస్తున్నాయి. మారుమూల పల్లెల్లో సైతం కావాల్సిన బ్రాండ్ మద్యం అందుబాటులో ఉంటుంది. నూతన మద్యం విధానం ద్వారా బెల్ట్ షాపులు రద్దు చేయాల్సిన ఉండగా ఎక్సైజ్ శాఖలో మాత్రం మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారనే ఆరోపణలున్నాయి. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో బెల్ట్ షాపులు ఉన్న ఎక్సైజ్ శాఖ మాత్రం చూసి చూడనట్టుగానే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వీటి నిర్వాహకులు రూ.లక్షలు ఆర్జిస్తున్నారు. నకిరేకల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 4 మండలాల్లో బెల్ట్ షాపుల జోరు కొనసాగుతుంది. ప్రతి గ్రామంలో 10 నుండి 15 వరకు బెల్ట్ షాపులు యధేచ్ఛగా నడుస్తున్నాయి. ప్రధానంగా కిరణాలు, హోటళ్ల మద్యం విక్రయాలకు కేంద్ర బిందువుగా మారాయి. 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో యువత మద్యానికి బానిసగా మారుతూ పెడదారి పడుతున్నారు. పనులను మానుకోని ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే గడుపుతుండడంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. నెల నెల సంబంధిత అధికారులకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా వైన్ షాప్ నిర్వాహకులు మామూళ్ల ముట్టజెప్పడంతో బెల్ట్ షాపులను పట్టించుకునే వారే కరువయ్యారని ఆయా మండలాల్లో గల ప్రజలు చర్చించుకుంటున్నారు. శాలిగౌరారం మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉండగా మండల కేంద్రంలో 2 షాపులు, పేర్క కొండారంలో ఒక షాపు ఉన్నాయి. కాగా అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు మాత్రం ప్రతి మండలంలో గల్లీకి ఒకటి చొప్పున 150 పైగానే ఉన్నాయి. బెల్ట్ షాపుల్లో ప్రతి బాటిల్‌పై రూ.20 నుండి రూ.30 వరకు అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారు. గ్రామంలో గల కిరాణాలు, హోటల్లే అడ్డగా మారి 24 గంటల మద్యం అందుబాటులో ఉండడంతో యువత మద్యానికి బానిసగా మారుతున్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతున్న వారిపై దాడులు జరుపుతున్న పోలీసులు కళ్ల ముందే నడుస్తున్న బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించకపోవడం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. మద్యం షాపుల యజమానులు కొంతమంది అధికారులకు మామూళ్లు ముట్టజెప్పి బెల్ట్ షాపులను కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఎవరైనా ఫిర్యాదు చేస్తే నామ్‌కే వాస్తేగా వెళ్లి తనిఖీలు చేపట్టి కొంత మద్యం సీజ్ చేయడమే తప్ప ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తర్వాత వారి వద్ద ఉన్న కాడికి దోచుకుంటున్నట్లు సమాచారం. నిబంధన ప్రకారం లైసెన్స్‌లు ఉన్నవారు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలి. కానీ నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేసుకోని విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో నకిలీ మద్యం విక్రయాలు జరుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగా టమాడుతున్నట్లు తెలుస్తుంది. కొన్ని ప్రాంతాలలో ఖరీదైన మద్యం బాటిళ్లలో చీప్ లిక్కర్ కలిపి వ్యాపారం కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. లైసెన్స్‌లు లేకుండా మద్యం విక్రయించే వారిపై కేసులు నమోదు చేసే అధికారం ఎక్సైజ్, పోలీస్ శాఖకు ఉంది. 34 ఏటిఎస్ ఎక్సైజ్ చట్టం కింద కేసు నమోదు చేస్తారు. ఒక వ్యక్తి వద్ద ఆరు బాటిళ్ల మద్యం మాత్రమే ఉండవచ్చన్న నిబంధన ఉంది. అంతకంటే ఎక్కువ ఉంటే అక్రమ మద్యంగా గుర్తిస్తారు. శుభకార్యాలు జరిగిన, పెళ్లిళ్లు జరిగిన ఓ వ్యక్తి 6 బాటిళ్ల కంటే ఎక్కువ విక్రయించరాదు. ఎక్సైజ్ శాఖ అనుమతి తీసుకుంటే కానీ అధిక మద్యం బాటిళ్ళు విక్రయించరాదనే నిబంధనలు కఠినంగా ఉన్న వైన్ షాపు నిర్వాహకులు బెల్ట్ షాపులకు మాత్రం యధేచ్ఛగా మద్యం అమ్ముతున్నారు. మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు చూస్తూ చూడనట్టు వ్యవహరించడంతో బెల్ట్ షాపులకు కాసుల వర్షం కురిపిస్తుంది. 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో యువత పెడదారి పడుతుంది. గ్రామాలలో క్రైమ్ రేట్ కూడా పెరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి వాటిని మూసివేసి కుటుంబాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హుజూర్‌నగర్ మున్సిపాల్టీ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్‌పర్సన్ గెల్లి అర చ్చన రవి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం కొట్లాడిన కెసిఆర్ ..రాష్ట్రం సాధించుకొని అదే మమకారంతో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారన్నారు. ప్రజల మధ్య ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పాత పట్టణంగా ఉన్న హుజూర్‌నగర్‌ను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతోఅన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పనతోపాటు మినీ ట్యాంక్‌బండ్, మోడల్ లైబ్రరీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పను లు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత ్వం ముందుకు సాగుతుందన్నారు. దశాబ్ది ఉత్సవాలకు కానుకగా వికలాంగులకు రూ.4,016లు పెన్షన్ అందిస్తామని కెసిఆర్ ప్రకటించడం హర్షణీయమన్నారు. అనంతరం ముగ్గులను పరిశీలించి విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలోముని ్సపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్‌పాషా, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, కొమ్ము శ్రీను, టిఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

## .సిఐ గాంధీనాయక్

*త్రిపురారం,10జూన్,ప్రభాతవార్త:*



గ్రామీణ ప్రాంతంలోని యువతను క్రీడలవైపు మళ్లించి, వారి అభిరుచికి అనుగుణంగా వారిలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని హాలియా సిఐ గాంధీ నాయక్ అన్నారు. మండలంలోని చెన్నాయిపాలెం గ్రామంలో సిపిఎల్‌యూత్ ఆధ్వర్యంలో గత నెల 25నుంచి ప్రారంభం అయిన క్రీడలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా వివిద విభాగాలలో విజేతలైన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి 20,016 రూపాయలు మర్రిగూడెం పలుగు, ద్వితీయ బహుమతి చెన్నాయిపాలెం 15,016, తృతీయ బహుమతి రాజీవ్ కాలనీ(చెన్నాయిపాలెం), చతుర్థ బహుమతి 5,016, చిల్లాపురం, పంచమ బహుమతి 3,016మేఘ్యతండా క్రీడాకారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించిజయాపజయాలను సమానంగా స్వీకరించి తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని అన్నారు. క్రీడా పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను, దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నామ రాజు, ఉపసర్పంచ్ కొనకంచి శ్రీనివాస్, మాజి సర్పంచ్ మైలార్‌శెట్టి సైదయ్య, మాజి ఎంపిటిసి నూనె చెన్నాలు, విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి వెంకట నరసయ్య, సైదయ్య, వెంకటేశ్వర్లు, సుండి సైదులు, చిన్న వీరయ్య, రాంబాబులతో పాటు ఆర్గనైజర్లు వెంకట్, అఖిల్, వెంకన్న, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుపరిపాలన దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజున తెలంగాణ సుపరిపాలన దినోత్సవం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలు, మండలాలు, పంచాయతీలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, ఎప్‌పి అపూర్వరావు, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆర్. మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు, పుర ప్రముఖులు హాజరయ్యారు.




సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత నూతన జిల్లాలు, మండలాలు, మున్సిపాలిటీలు, పంచాయితీలు ఏర్పాటుచేసి ప్రజలకు చేరువగా పరిపాలన సౌలభ్యం సులభతరం అయిందని అన్నారు. తద్వారా త్వరితగతిన ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని జిల్లాలో నూతన కలెక్టరేట్ల భవనాల నిర్మాణం ప్రజల సంక్షేమ కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తుందన్నారు. భూ సమస్యల పరిష్కారం ధరణి పోర్టల్, వ్యవసాయం, సాగు, త్రాగునీరు, వైద్య ఆరోగ్య, ప్రతిశాఖలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు సులభంగా సేవలందించేందుకు ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని ఈ సుపరిపాలన మరింత వేగంగా ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటూ ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి 10సంవత్సరంలోకి అగుగిడుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సబ్బండ వర్గాలు, ఉద్యోగులు ఉద్యమంలో పాల్గొన్నారని, ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధించున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల స్నేహ పూర్వక ప్రభుత్వంగా పరిపాలన సాగిస్తున్నట్లు సమస్యలు, పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పరిసాలన సంస్కరణలో తెచ్చి జవాబు దారితనాన్ని ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. దశ దిశను తెలంగాణకు ముందే ఊహించని కేసిఆర్‌కు ఉద్యమంలో ధైర్యాన్ని ఇచ్చింది ఉద్యోగస్తులు అని అన్నారు. కేసిఆర్‌తో పాటు అడుగులు వేసింది ఆనాడు ఉద్యోగులు, అధికారులు అన్నారు. దేశ చరిత్రలోనే మిలియన్ మార్చ్ ద్వారా ఢిల్లీ ప్రభుత్వాన్ని మెడలు వంచి తెలంగాణ సాదించామన్నారు. ఉద్యోగులకు జీతాలు పెంచి వాహనాలు అందించి, ఆఫీసులు కూడా కార్పోరేట్ ఆఫీసుల తరహాలో తీర్చిదిద్దామని ఆయన తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల అధికారులు శాఖల వారీగా పోటీపడి నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. కేసిఆర్ నాయకత్వంలో ఇంకా పనిచేయాల్సిన పనులు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ పునర్ నిర్మాణానికి ఉద్యోగులు, అధికారులు సహకిరంచాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువుల పండుగకు విశేష స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమాలలో భాగంగా వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ, విద్యుత్, సంక్షేమ శాఖలు అందించిన సేవలు, గణాంకాలు ప్రజలకు వివరించి అవగాహన అందించిన సేవలు, గణాంకాలు ప్రజలకు వివరించి అవగాహన కలిగించామని ఆయన తెలిపారు. అదే విధంగా నల్లగొండలో ఆరుకొత్త మండలాలు, 5 మున్సిపాలిటీలు, 342 గ్రామపంచాయితీలు, 104ప్రత్యేక గిరిజన గ్రామపంచాయితీలు ఏర్పాటు చేసుకున్నామని ఆయన వివరించారు. అలాగే రాష్ట్రం మొత్తం 33 జిల్లాలుగా విభజించారని ఆయన తెలిపారు. దళిత బంధు ద్వారా ఆర్థిక వనరులను సృష్టించి పదిలక్షల రూపాయలు ద్వారా ఉపాధి అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. సంక్షేమం కింద గతంలో బ్యాంకులో ఆర్థిక సహాయం మంజూరీకి అనేక ఇబ్బందులు ఉండేది కానీ నేడు అలా కాకుండా ప్రభుత్వమే నేరుగా ఆర్థిక సాయం లబ్దిదారులకు బ్యాంక్ అకౌంట్‌లోకి జమ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పి అపూర్వరావు, అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా, మార్కెట్ చైర్మన్ పంకజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, తదితరులు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.